తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :212 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 15 శుక్రవారం నవంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur



## జార్ఖండ్‌లో బిజెపిదే అధికారం

### సోరెన్ ఇంటికి వెళ్లడం ఖాయమన్నా అమిత్ షా

**రాంచీ,నవంబర్14తెలుగు వెలుగు :**

ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో హేమంత్ సోరెన్ సర్కారుకు ఓటమి తప్పదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇక్కడ బిజెపి కూటమి గెలవడం ఖాయమని అన్నారు. ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని కోరకుంటున్నారని అన్నారు.

వివరాలు 2లో

రైతుల ముసుగులో

## గులాబీ గుండాల అరాచకం

### దాడులతో అరచాకం సృష్టిస్తే కఠినంగా అణచివేస్తాం

లగచర్లలో దాడిని ఉపేక్షించేది లేదు

రైతులకు నష్టం చేసే ఉద్దేశ్యం లేదు

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరిక



**హైదరారాబాద్,నవంబర్14తెలుగు వెలుగు :**

రైతుల ముసుగులో కొంతమంది గులాబీ గూండాలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శలు చేశారు. కుట్రపూరితంగా అధికారులను రైతులకు దూరం చేసే ప్రయత్నం కొంతమంది చేస్తున్నారని మండిపడ్డారు. గులాబీ గూండాల కుట్రలను రైతాంగం అర్థం చేసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజలను కాపాడుకున్నట్లే, అధికారులను కాపాడుకోలేకపోతే పని చేయడానికి ఏ అధికారి ముందుకు వస్తారని ప్రశ్నించారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియా తో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా ఇదే పద్ధతి పాటించారా అని నిలదీశారు. రైతులను నష్టపెట్టాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశం కాదని మంత్రి పొంగులేటి అన్నారు. వారి సమస్యలను వినడానికి, పరిష్కరించడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని తెలిపారు.

వివరాలు 2లో

ఇలా ఎన్ని రోజులు అరెస్టు చేయిస్తాడో

# మేమూ చూస్తాం





ప్రభుత్వంపై వ్యతిరేకత కొడంగల్ నుంచే ప్రారంభమైంది

కాంగ్రెస్‌కు ఓటేసినందుకు భూములు గుంజుకుంటావా..?

మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 14 తెలుగు వెలుగు :**

ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసినందుకు ఇప్పుడు అనుభవిస్తున్నారని, రైతుల నుంచి బలవంతంగా ఇప్పుడు రేవంత్‌రెడ్డి భూములు గుంజుకుంటున్నాడని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. లగచర్ల కేసులో అరెస్టయిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని హరీశ్‌రావు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ పగ ప్రతీకారంతో పట్నంను కుట్రపూరితంగా నరేందర్‌రెడ్డిని అరెస్ట్ చేయించారని ఆరోపించారు. కొడంగల్ నుంచే ప్రజాపాలన మీద తిరుగుబాటు మొదలైందని.. ఈ అరెస్ట్ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. మీకు ఓటేస్తే మేలు జరుగుతుందనుకుంటే పాపానికి.. లగచర్ల గ్రామం భూములను గుంజుకోవడమే నువ్వు చేసే మేలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. ఎక్కడ ఏం జరిగినా బీఆర్ఎస్‌పై పెడుతున్నారన్నారు. నిరుద్యోగులు, రైతులు, పోలీసులు స్వచ్ఛందంగా ధర్నా చేస్తే అది బీఆర్ఎస్ చేయించిందని రేవంత్ అంటున్నారని.. రేవంత్ సొంత నియోజకవర్గంలో తమ భూముల కోసం గిరిజనులు పోరాటం చేస్తే అది కూడా బీఆర్ఎస్ చేసిందనే అంటున్నారన్నారు. ప్రజలకు అన్యాయం జరిగితే పోరాడడం ప్రతిపక్షాలుగా మా బాధ్యత అన్నారు. మమ్మల్ని అక్రమంగా కేసులు పెట్టాలనుకుంటున్నావేమో .. మాపై కోపం ఉంటే మమ్మల్ని అరెస్ట్ చేయండి.. కానీ అమాయక గిరిజన రైతులపై కేసులెలా పెడతారని సీఎంని ప్రశ్నించారు. వెంటనే గిరిజన రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా ..? ప్రజాస్వామ్యమెక్కడుంది అంటూ నిలదీశారు.మల్లన్నసాగర్‌లో రేవంత్ రెండురోజులు నిరసన చేస్తే మేం అడ్డుకున్నమా.. ? అని ప్రశ్నించారు. అర్ధరాత్రి మహిళల చాతిమీద కాళ్లు పెట్టి అరెస్టులు చేయడం సరికాదన్నారు. ఈ ప్రజల తిరుగుబాటు ఆగదని.. రేవంత్‌ని గద్దె దించే దాకా నిద్రపోమన్నారు.

వివరాలు 2లో

లైఫ్ సైన్సెస్ కేంద్రంగా

## హైదరాబాద్

### ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**హైదరారాబాద్,నవంబర్14తెలుగు వెలుగు :**



తెలంగాణ రాజధాని హైదరాబాద్ లైఫ్ సైన్స్‌కి హబ్‌గా మారిపోయిందని ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. లైఫ్ సైన్సెస్ సెక్టార్‌లో గత 10 నెలల్లో 140 ప్రాజెక్ట్స్ వచ్చాయని.. రూ.36000 కోట్ల ఇన్వెస్ట్మెంట్స్ తీసుకొచ్చామని తెలిపారు. దీనివల్ల 51,000ల మందికి ప్రత్యక్ష ఉపాధి, 1.5 లక్షల మందికి పరోక్షణగా ఉపాధి లభించనుందన్నారు. ప్రభుత్వం మారినా పథకాలను కొనసాగిస్తూ.. మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు.

వివరాలు 2లో

హైకోర్టును తప్పుదోవ పట్టిస్తున్న

## సిఎం రేవంత్

ఫార్మా భూమి అని చెప్పి ..ఫోర్ట్ సిటీ కోసం యత్నం

లగచర్ల ఘటనతో రైతుల ఆగ్రహం బయటపడింది

మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

**హైదరాబాద్,నవంబర్14తెలుగు వెలుగు :**



తెలంగాణ హైకోర్టును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తప్పుదోవ పట్టిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో భూముల ధరలు తగ్గాయని చెప్పారు.

వివరాలు 2లో

అధికారం కోల్పోవడంతో

## రెచ్చగొట్టే యత్నాలు

### ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో బిఆర్ఎస్ నేతలు

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క విమర్శలు

**హైదరాబాద్,నవంబర్14తెలుగు వెలుగు :**



అధికారం కోల్పోయిన భారాస నేతలు ప్రజలను రెచ్చగొడుతున్నారని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మండిపడ్డారు. లగచర్ల ఘటనతో వారి కుట్రలు బట్టబయలు అయ్యాయని అన్నారు. అధికారం లేకపోవడంతో తట్టుకోలేక పోతున్నారని మండిపడ్డారు.

వివరాలు 2లో

చట్టసభలకు పోటీచేసే వయసు

## తగ్గించాలి

21 ఏళ్లకే పోటీ చేసే విధంగా చట్టసవరణ జరగాలి

విద్యార్థుల మాక్ అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరారాబాద్,నవంబర్14తెలుగు వెలుగు :**

ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థుల వయోపరిమితి తగ్గించాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఓటింగ్ వయసును 18 ఏళ్లకు తగ్గించిన క్రమంలో పోటీ చేసే వయసును కూడా తగ్గించే అవకాశాన్ని పరిశీలించాల్సి ఉందని అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ఎన్‌సీఈఆర్‌టీలో విద్యార్థులు నిర్వహించిన అండర్-18 మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.ఎన్నికల్లో శాసనసభకు పోటీ చేయాలంటే 25 ఏళ్లు నిండాలనే నిబంధన ఉంది. ఓటు హక్కు పొందేందుకు వయోపరిమితి 21 సంవత్సరాల నుంచి 18ఏళ్లకు తగ్గించారు. కానీ, ఎన్నికల్లో శాసనసభకు పోటీ చేయడానికి 25 ఏళ్ల వయసు ఉండాలనే నిబంధనను మాత్రం సవరించలేదు. ఈ నిబంధనను కూడా సవరించుకుని .. 21 ఏళ్లు నిండిన వారు శాసనసభకు పోటీ చేసే అవకాశం కల్పిస్తూ చట్ట సవరణ చేయాలి. తద్వారా యువత చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించేందుకు అవకాశం ఉంటుంది.

వివరాలు 2లో

ప్రజలపై మరో భారం మోపనున్న

## కాంగ్రెస్

### గ్రీన్‌సెస్ విధించేందుకు ప్రయత్నాలు

**న్యూఢిల్లీ, నవంబర్ 14 తెలుగు వెలుగు :**




ప్రజలపై భారం మోపేందుకు కాంగ్రెస్ సర్కారు సిద్ధమవుతున్నది. నీటి బిల్లులపై గ్రీన్ సెస్ విధించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బీ ఖండే ఆ శాఖ అదనపు ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. పర్యావరణ పరంగా ఎంతో ప్రాధాన్యం ఉన్న పశ్చిమ కనుమలను సెస్ ద్వారా వచ్చే సొత్తుతో అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. పట్టణాలు, నగరాల్లో నీటి బిల్లులపై రూ.2 నుంచి రూ.3 వరకు గ్రీన్ సెస్ విధించే విధంగా ఏడురోజుల్లో ప్రతిపాదనలను సమర్పించాలని కర్ణాటక అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఆశాఖ అదనపు ప్రధాన కార్యదర్శికి రాసిన లేఖలో ఆదేశించారు.

వివరాలు 2లో

తాను ఎలాంటి వాంజ్మూలం

## ఇవ్వలేదు

### హైకోర్టులో క్వాష్ పిటిషన్

దాఖలు చేసిన పట్నం

**హైదరాబాద్,నవంబర్14తెలుగు వెలుగు :**

తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ లగచర్ల ఘటనలో ఏ1 నిందితుడిగా ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

వివరాలు 2లో



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## జనగణన... ప్రధాన సమస్యలు !

శీతాకాల పార్లమెంట్ సమావేశాలు త్వరలోనే జరుగనున్నాయి. ఈ సమావేశాల్లోనే జమిలి ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే జమిలి ఫీవర్ పట్టుకుంది. జమిలి ఎన్నికలు జరిపి తీరుతామన్న పట్టుదలలో మోడీ ప్రభుత్వం ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి విఘాతం అని విపక్షాలు ఇప్పటికే వాదిస్తున్నాయి. ఎందుకంటే వారిని నిరంతర ఎన్నికల ప్రక్రియ ఉంటేనీ జీవితం గగడవదు. అయితే జమిలి ఎన్నికలతో వచ్చే నష్టం లేదు. తరచూ ఎన్నికల వల్ల దేశ ఖజానాకు బొక్క పడుతోంది. అలాగే రాజకీయ నాయకులు నిత్యం ఎన్నికలతో ఎంజాయ్ చేస్తున్నారు. దీంతో ప్రజా సమస్యలు ఎన్నికల గాలికి కొట్టుకు పోతున్నాయి. దేశాన్ని గాడిలో పెట్టాలంటే పలు కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇవన్నీ మోడీ ప్రభుత్వం చేయగలుగుతుందా..అంతటి చిత్తశుద్ధి ఉందా అన్నది చూడాలి. ప్రధానంగా జమిలికి ముందే దేశ జనాభా గణన జరగాలి. దీంతోపాటే ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి తీసుకుని రావాలి. ఎవరెన్ని రకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా, రాజకీయ పోరాటం చేసినా..దేశానికంతటికీ ఒకేదేశం, ఒకే చట్టం అమల్లోకి రావాలి. అలాగే ప్రధానంగా పెరుగుతున్న జనాభాను కట్టడి చేయాలి. ఇందులో కులమతాలకు తావులేకుండా చేయాలి. ఇవి ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. అలాగే కాంగ్రెస్ పార్టీ కులగణనతో దేశంలో విభజన రాజకీయాలు చేస్తోంది. దీనిపైనా స్పష్టత రావాల్సి ఉంది. కులాలను పక్కన పెట్టేలా కఠిన రాజ్యాంగ చర్యలకు ఉపక్ర మించాలి. కులాల పేరుతో దేశాన్ని చీల్చే ప్రక్రియ సరైనది కాదు. ఆధునిక సమాజంలో ఇంకా కులాలను పట్టుకుని వేళ్లాడడం కూడా అంతమంచిది కాదు. ప్రజల్లో ఆడా,మగా, ఉన్నవారు, లేని వారు అన్న విభజన రేఖలు మాత్రమే ఉండాలి. వాటి ఆధారంగానే అన్ని రకాల ప్రయోజనాలు, కార్యక్రమాలు అమలు కావాలి. మొత్తంగా పదేళ్లుగా ఈ అంశాలపై ఊరిస్తూ వచ్చిన మోడీ ఇప్పటికైనా కఠిన నిర్ణయాలతో ముందుకు సాగితేనే దేశంలో అలజడి లేకుండా ప్రశాంతంగా సాగగలదు. జనాభ నియంత్రణ కేవలం హిందువులకే అన్న పద్దతిలో సాగడం మంచిపద్దతి కాదు. ఇకపోతే జమిలి ఎన్నికలకు ముందే జనాభా గణన చేపట్టాలి. దేశంలో ఆరోవేలుగా ఉన్న గవర్నర్ వ్యవస్థలను రద్దు చేయాలి. పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఎంపిటిసిలు, జడ్పీటిసీల వ్యవస్థలను ఎత్తేయాలి. పంచాయితీలకే గ్రామాల అభివృద్ధి బాధ్యతను చట్టబద్దంగా అప్పగించాలి. కేంద్రం నిధులు విడుదల చేస్తున్నా..అవి సక్రమంగా వినయోగించడం లేదు. దీంతో గ్రామాలు ఏమాత్రం అభివృద్ధి చెందకుండా వట్టి పోతున్నాయి. ఇకపోతే వచ్చే ఏడాది జనగణన పక్రియను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పలు అంశాలు తెరపైకి వస్తున్నాయి. అందు లో ఒకటి మహిళా రిజర్వేషన్ చట్టం కాగా, రెండోది లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశం. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. సాధారణంగా లోక్‌సభ, శాసనసభల నియోజకవర్గాల సంఖ్య జనాభా ప్రాతిపదికన నిర్ణయిస్తారు. దేశంలో భిన్నత్వాన్ని, ప్రజాస్వామి క స్ఫూర్తిని చాటేలా చట్టసభల్లో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం లభించేలా సీట్ల కేటాయింపు ఉంటుంది. దేశ, రాష్ట్ర జనాభాను పరిగణనలోకి తీసుకొని లోక్‌సభ సీట్లసంఖ్యను నిర్ణయిస్తారు. కొత్తగా లెక్కించే జనాభా ఆధారంగా శాసనసభ,లోక్‌సభ సీట్లు పెరుగుతాయని రాజకీయవర్గాలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. సీట్లు పెరిగితే తమకు ప్రాతినిధ్యం పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అయితే రాజకీయ పదవులను తగ్గించే పని కూడా చేపడితే మంచిది. రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థతో పాటు శాసనమండలులు కేవలం రాజకీయ పునరావాస కేంద్రాలుగా ఉన్నాయి. వీటిని శాశ్వతంగా ఎత్తేస్తే మంచిది. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలకు మాత్రమే పరిమితం కాకుండా లోక్‌సభ, శాసనసభల సీట్ల సంఖ్యను

కూడా పెంచాలని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయి. ఎందుకంటే ఎన్ని సీట్లు పెంచితే అన్ని విధాలుగా లబ్ది పొందేది కేవలం రాకజీయ పార్టీలు మాత్రమే. దేశంలో లోక్‌సభ సీట్లను పెంచితే మాత్రం దేశ రాజకీయ ముఖచిత్రమే మారిపోతుంది. అందుకే దేశ ప్రజల దృష్టి 2025లో జరగనున్న జనాభా లెక్కలపై పడింది. ఇకపోతే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టాన్ని ఆమోదించారు. దీనికి జనాభగణను లింక్ చేశారు.మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు విషయంలో జనగణన కీలకంగా ఉంది. 2023లో ఈ బిల్లు 106వ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టంగా మారింది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం జనగణన పూర్తయిన వెంటనే దాన్ని అమల్లోకి తీసుకుని వస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు చట్టంలో కూడా పొందుపరిచింది. అందుకే, ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి రావాలంటే కచ్చితంగా జనగణన జరిగితీరాలి. అప్పుడే మహిళల దశాబ్దాల కల సాకారమవుతుంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు దక్కుతాయి. మహిళా రిజర్వేషన్ల ద్వారా దేశంలోని విభిన్న ప్రాంతాలకు చెందిన మహిళలు చట్టసభల్లోకి ప్రవేశించేం దుకు ఉన్న ఆటంకాలు తొలగిపోతాయి. మన దేశంలో చివరిసారిగా 2011లో జనగణన జరిగింది. మళ్లీ 2021లో జనగణన జరగాల్సి ఉండగా, కరోనా కారణంగా వాయిదా పడింది. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం 2025 మొదటి త్రైమాసికంలో జనగణన ప్రారంభం కానున్నది. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికత, డిజిటల్ గవర్నెన్స్ వల్ల ఏడాదిలోగా పక్రియ సమర్థవంతంగా పూర్తవుతుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. సకాలంలో జనగణన పూర్తయితే నియోజకవర్గాల పునర్విభజనకు కూడా మార్గం సుగమం అవుతుందన్నది రాజకీయ పార్టీల ఆశగా ఉంది. ఎలాగూ జనగణన తప్పదు కనుక అనేక కీలక అంశాలపైనా శాశ్వత నిర్ణయాలు తీసుకోవాల్సిన అసవరం ఉంది. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను దృష్టిలో పెట్టుకుని అవసరమైన మేరకు రాజ్యాంగ సవరణలను ఆమోదించుకోవాలి. ఒకేదేశం ఒకేచట్టం ఇందులో ప్రధాన మైనది. జనాభా నియంత్రణ కూడా అంతే ప్రధానమైనది. వనరులు తగ్గిపోతున్న క్రమంలో జనాభా నియంత్రణ లేకుండా సాగితే దేశంలో అరాచకం ప్రబలే ఆస్కారం ఉంది. దీనిని గమనించి కేంద్రం చర్యలు తీసుకుంటే మంచిది.

### ఇలా ఎన్ని రోజులు అరెస్టు చేయిస్తాడో

## మేమూ చూస్తాం

మొదటిపేజీ తరువాయి

మా ప్రభుత్వంలో 14వేల ఎకరాలు ఫార్మాసిటీ కోసం సేకరించామని.. అక్కడెందుకు ఫార్మాసిటీ కట్టరని ప్రశ్నించారు. ఇందిరమ్మ ముసుగులో దళితుల, గిరిజనుల భూములు గుంజుకుంటున్నారని.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన ఇప్పుడు కనిపిస్తోందన్నారు. రైతుల భూములు గుంజుకోవడమే ఇందిరమ్మ పాలన అని నిలదీశారు. రేవంత్ పాలన అదానీ, తమ్ముళ్లు, అల్లుళ్ల కోసమేనని.. బీఆర్ఎస్ పార్టీ దళిత, గిరిజనుల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు. కేటీఆర్‌పై సైతం కుట్రలు చేస్తున్నారని.. ఆ రోజు మల్లన్నసాగర్‌లో నీ మీద కేసులు పెట్టినమా అంటూ సీఎం రేవంత్‌ను హరీశ్‌రావు ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించామని.. నరేందర్ రెడ్డికి ఏ సంబంధం లేదన్నారు. రిమాండ్ రిపోర్ట్‌లో ఏముందో తెలియదని.. మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడానికి ఒక్క నిముషం ముందు ఒత్తిడి చేసి నరేందర్‌రెడ్డితో సంతకం చేయించారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి బడాబాబులపై ప్రేమ ఉందన్నారు. నరేందర్‌రెడ్డి ధైర్యంగా ఉన్నారని.. ఆయనకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందన్నారు. ధర్మమే గెలుస్తుందని.. న్యాయస్థానంలో తమకు న్యాయం జరుగుతుందన్నారు. ఆయన నిర్దోషిగా బయటకు వస్తారన్నారు.

### రైతుల ముసుగులో

## గులాబీ గుండాల అరాచకం

మొదటిపేజీ తరువాయి

రైతుల ముసుగులో అధికారులను చంపే ప్రయత్నం చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. లగచర్ల సంఘటను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందని అన్నారు. ఈ రోజు అధికారులపై దాడి జరిగినట్లుగానే ..రేపు రాజకీయ నాయకులు, ప్రజలపై దాడి జరిగితే ప్రభుత్వం ఉపేక్షించదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. వికారాబాద్ జిల్లాకు ఫస్ట్ మేజిస్ట్రేట్‌గా ఉన్న కలెక్టర్‌పైనే హత్యాయత్నం చేయడానికి కుట్ర పన్నారని ఆరోపించారు. అధికారుల మీద దాడి జరగడం మనమీద మనం దాడి చేసుకునట్లేనని అన్నారు. ఏం తప్పుచేశారని ఆనాడు ఖమ్మంలో మిర్చి రైతులకు సంకెళ్లు వేసి జైల్లో పెట్టారని ప్రశ్నించారు. మల్లన్నసాగర్‌లో రైతులను దేశద్రోహులుగా చిత్రీకరించారని ఆరోపించారు. పిల్లా, పాపా, ముసలి అనే తేడా లేకుండా రాత్రికి రాత్రి వారిని అరెస్ట్ చేసి సంకెళ్లు వేసిన సంగతి మరిచారా అని ప్రశ్నించారు. కేటీఆర్ నియోజకవర్గం సిరిసిల్లలో దళితులకు బేడీలు వేసిన సంగతి మరిచిపోయారా అని నిలదీశారు. లగచర్లలో ఆ పరిస్థితి లేదు కదా అని మంత్ర పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు.

## లైఫ్ సైన్సెస్ కేంద్రంగా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి

జీనోమి వ్యాలీ థర్డ్ ఫేజ్‌లో భాగంగా రాష్ట్రానికి భారీ కంపెనీలు వస్తున్నాయని.. యూరోపియన్‌కి చెందిన క్రికా సంస్థ రూ.2000 కోట్లతో తమ ప్లాంట్‌ని ఏర్పాటుచేయబోతుందని తెలిపారు. దీని ద్వారా 2800 మందికి ఉద్యోగాలు రాబోతున్నాయని పేర్కొన్నారు. జీనోమి వ్యాలీలో ఏడాదికి 5 కోట్ల డెంగ్యూ వాక్సిన్‌లు ప్రొడ్యూస్ చేయబోతున్నారని వెల్లడించారు. వరల్డ్ లీడింగ్ బొయిటెక్నాలజీ కంపెనీ ఒపణిని కూడా తమ సెంటర్‌ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోతుందని.. తద్వారా 3000 వేల మందికి ఉద్యోగావకాశాలు దక్కనున్నాయని తెలిపారు.

### అధికారం కోల్పోవడంతో

## రెచ్చగొట్టే యత్నాలు


మొదటిపేజీ తరువాయి

ఉన్న ప్రభుత్వాన్ని కూల్చడం పైనే ఆ పార్టీ దృష్టి పెట్టిందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యం ఏంటో కేటీఆర్ చెప్పాలని భట్టి ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో భట్టి మాట్లాడారు. 'నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడమే ప్రభుత్వ వైఫల్యమా అని నిలదీసారు. రైతు రుణమాఫీ చేయడం వైఫల్యమా అని నిలదీసారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెట్టడం ప్రభుత్వ వైఫల్యమా? ఫార్మా క్లస్టర్స్ విస్తరణను వ్యతిరేకించడం బుద్ధి తక్కువ పని అన్నారు. కక్షపూరిత రాజకీయాలకు మేం వ్యతిరేకం అన్నారు. ప్రతిపక్షంగా భారాస తన పాత్ర పోషించిందా చెప్పాలని నిలదీశారు. కులగణన చేస్తామని మాట ఇచ్చాం. దాని ప్రకారం చేసి చూపిస్తున్నాం. ఇది విప్లవాత్మక నిర్ణయం.. రాష్ట్రాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది. దేశానికి తెలంగాణ రోల్ మోడల్ కాబోతుంది. అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకునే ప్రశ్నలు తయారు చేశాం అని భట్టి విక్రమార్క అన్నారు.

## మరోసారి విచారణకు రేవంత్‌రెడ్డి గైర్హాజరు

### వచ్చే నెల 16కు వాయిదా

హైదరాబాద్, నవంబర్ 14 తెలుగు వెలుగు :



ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మరోసారి విచారణకు గైర్హాజరయ్యారు. దీంతో వచ్చే నెల 16ను కేసు విచారణ వాయిదా పడింది. గురువారం విచారణ చేపట్టిన నాంపల్లి కోర్టు తదుపరి విచారణను వాయిదా వేసింది. విచారణకు సండ్ర వెంకట వీరయ్య, ఉదయ్ సింహ, మత్తయ్య, సెబాస్టియన్ హాజరు కాగా, సీఎం రేవంత్ రెడ్డి, వేం కృష్ణ కీర్తన్ గైర్హాజరయ్యారు. కాగా, గత నెల 16న జడ్జి లీవ్‌లో ఉండటంతో కోర్టు కేసును నేటికి వాయిదా వేసిన విషయం తెలిసిందే. 2015 మే 31న ఓటుకు నోటు కేసులో అప్పటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి మరో ఎమ్మెల్యే స్టిఫెన్‌సన్‌కు నోట్ల కట్టలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయినట్టు అభియోగాలున్నాయి. దీనిపై ఏసీబీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. రేవంత్‌రెడ్డితోపాటు సెబాస్టియన్, ఉదయ్‌సింహ, సండ్ర వెంకటవీరయ్యతోపాటు రూ.50 లక్షలు సమకూర్చారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వేం కృష్ణకీర్తన్ తదితరులపై కేసు నమోదు చేసింది. ఈ కేసు విచారణ కొనసాగుతుండగానే ఓటుకు నోటు కేసులో మనీ లాండరింగ్ జరిగినట్టు గుర్తించిన ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా నాంపల్లిలోని ఈడీ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. అయితే, ఈడీ కోర్టు విచారణకు నిందితులు కొంతకాలంగా హాజరు కావడం లేదు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో మిగతా నిందితులు సైతం కోర్టుకు హాజరుకాకుండా, గైర్హాజరీ పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. దీనిని న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. నిందితులు కోర్టుకు హాజరుకాకుండా దాటవేత ధోరణితో వ్యవహరిస్తున్నారంటూ మండిపడింది. మరోవైపు, ఏసీబీ నమోదుచేసిన ఓటుకు నోటు కేసు విచారణ కూడా నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో కొనసాగుతున్నది. ఈ కేసులో ఏ-1 నిందితుడిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారని, ఈ కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని కోరుతూ ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

## జార్ఖండ్‌లో బిజెపిదే అధికారం

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల ఫలితాలు వెలువడిన నవంబర్ 23 రోజే సీఎం హేమంత్ సోరెన్ అండ్ కంపెనీకి వీడ్కోలు అన్నారు. ఝార్ఖండ్‌లో మలివిడత ఎన్నికల ప్రచారం సందర్భంగా దుమ్రిలో ఏర్పాటు చేసిన సభలో అమిత్ షా ప్రసంగించారు. అధికార దురాశ వల్లే ఝార్ఖండ్ ఏర్పాటును వ్యతిరేకించిన ఆర్జేడీ -కాంగ్రెస్ ఒడిలో హేమంత్ సోరెన్ కూర్చోవాల్సి వచ్చిందని మండిపడ్డారు. కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమన్న అమిత్ షా.. ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని ఉగ్రవాదం నుంచి విముక్తి చేశారన్నారు. ఝార్ఖండ్‌లో చొరబాట్లను హేమంత్ సర్కార్ ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే చొరబాటుదారులను బహిష్కరిస్తామన్నారు. అనేక పరిశ్రమలు నెలకొల్పి.. ఒక్క యువకుడు కూడా వలస వెళ్లకుండా చూస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. హేమంత్ సోరెన్ గతంలో నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీని సైతం నెరవేర్చలేదన్నారు. భాజపా అధికారంలోకి వస్తే.. యువతకు నెలకు రూ.2వేలు నిరుద్యోగ భృతి కల్పించడంతో పాటు 2లక్షలకు పైగా ఖాళీ ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.

### హైకోర్టును తప్పదోవ పట్టిస్తున్న

## సిఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ మిగతా నాలుగు సంవత్సరాలు అధికారంలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. లగచర్లలో ఉంది ఫార్మా భూమి అని హైకోర్టు కోర్ట్‌కు సీఎం రేవంత్ అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. బయటకు వచ్చి ఫోర్త్ సిటీ అంటున్నారని కేటీఆర్ విమర్శించారు.తెలంగాణ భవన్‌లో గురువారంమీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ భవన్‌కు లగచర్ల భూసేకరణ గిరిజన కుటుంబాలు చేరుకున్నాయి. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉంటానని కేటీఆర్ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి సీట్ కోసం మంత్రులు ఎదురుచూస్తున్నారని కేటీఆర్ విమర్శలు చేశారు.నల్గొండ ,ఖమ్మం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి , మల్లు భట్టి విక్రమార్క సీఎం చైర్ కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ముందుగా తన సీట్ పోకుండా రేవంత్ రెడ్డి చూసుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో భూముల ధరలు పెరిగాయని అన్నారు. ఏమైనా అభివృద్ధి చేస్తారేమోనని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. 'లగుచర్ల ఇష్యూతో సర్కారు బంగపడింది. లగచర్లలో అరెస్టు అయిన వారిని పోలీసులు తీవ్రంగా కొట్టారు. కాంగ్రెస్ కార్యకర్తలను వదిలి పెట్టి బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేశారు . పోలీసులు ఘోరంగా ప్రవర్తిస్తున్నారు. మా నాయకుడు సురేష్ తప్పేం చేశారు. నరేందర్ రెడ్డినీ ఎందుకు అరెస్టు చేశారు. నాలుగేళ్లలో మేమే అధికారంలోకి వస్తాం. ఆంధ్రలో ఏం జరిగిందో తెలంగాణలో అదే జరుగుతది. బీఆర్ఎస్ నేతలపై బోగస్ కేసులు పెడుతున్నారు. అధికారులకు అంత స్వామి భక్తి పనికి రాదు. రేవంత్ పిచ్చోడు.. అసలు వదలం. బాధితులను ఢిల్లీకి తీసుకెళ్తాం. నేషనల్ హెచ్‌ఆర్‌సీలో ఫిర్యాదు చేస్తాం అని కేటీఆర్ హెచ్చరించారు.

### ప్రజలపై మరో భారం మోపనున్న

## కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి

పశ్చిమ కనుమలను కాపాడేందుకు గ్రీన్ సెస్‌తో నిధిని సృష్టించనున్నట్లు పేర్కొన్నారు. పశ్చిమ కనుమలు గుజరాత్ నుంచి ప్రారంభమై.. మహారాష్ట్ర, కర్ణాటక, గోవా, కేరళ మీదుగా తమిళనాడులోని కన్యాకుమారి వరకు 1600 కిలోమీటర్ల పొడవునా విస్తరించి ఉన్నాయి. దేశ జనాభాలో దాదాపు 24.5 కోట్ల జనాభాకు నీటివనరులను ఈ పశ్చిమ కనుమలు అందిస్తుంటాయి. కృష్ణా, గోదావరి, కావేరి నదులతో పాటు తుంగ, భద్ర, భీమా, మలప్రభ, ఘటప్రభ, హేమావతి, కాబిని తదితర ఉప నదులకు పుట్టినిల్లు. అంతరించే ముప్పును ఎదుర్కొంటున్న జీవజాతుల జాబితాలో ఉన్న 325 జీవజాతులు ఈ పశ్చిమకనుమల్లో ఉన్నాయి. ఎంతో జీవవైవిధ్యానికి, పర్యావరణ అద్భుతాలకు పశ్చిమ కనుమలు ఆలవాలంగా నిలుస్తున్నాయి.

## చట్టసభలకు పోటీచేసే వయసు తగ్గించాలి

మొదటిపేజీ తరువాయి

21 ఏళ్లు నిండిన వారు ఐఏఎస్, ఐపీఎస్‌లుగా పనిచేస్తున్నప్పుడు... 21 ఏళ్లు నిండిన వారు శాసనసభ్యులుగా కూడా రాణిస్తారని బలంగా నమ్ముతున్నా. మాక్ అసెంబ్లీ తీర్మానాల్లో ఈ అంశాన్ని కూడా చేర్చి రాష్ట్రపతి, ప్రధానమంత్రికి పంపించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేస్తున్నా' అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందులోభాగంగా మాట్లాడుతూ ఇలాంటి సమావేశాలు సమాజానికి చాలా అవసరం అని అన్నారు. అలాగే శాసన సభలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలు, సమాధానాలు... ఇతర అంశాలను విద్యార్థులు గమనించాలని సూచించారు. విపక్షాలు ప్రశ్నించడం, ప్రభుత్వాన్ని నిలదీయడం వారి బాధ్యతని గుర్తు చేశారు.లీడర్ ఆఫ్ ది హౌస్, లీడర్ ఆఫ్ ది అపొజిషన్ ఇద్దరికీ సమాన అవకాశాలు ఉంటాయని, సభను సమర్థవంతంగా నడిపే బాధ్యత స్పీకర్ పై ఉంటుందని అన్నారు. అలాగే విపక్షాలు ఆందోళన చేసినా ప్రభుత్వం సమన్వయంతో సభను నడిపించేలా చూడాలని కానీ దురదృష్టవశాత్తు ఈరోజుల్లో కొందరు సభను ఎలా వాయిదా వేయాలా అనే విధంగా చేస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. మాక్ అసెంబ్లీని స్ఫూర్తిదాయకంగా నిర్వహించిన మీ అందరినీ అభినందిస్తున్నానని అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ ఎడ్యుకేషన్, అగ్రికల్చర్ రెవల్యూషన్ తీసుకొచ్చారని, వారి వల్లే మనకు సమాజంలో ఇవాళ అవకాశాలు వచ్చాయని ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. దేశంలో నిర్బంధ విద్య అమలు చేసేందుకు సోనియా గాంధీ, మన్మోహన్ ఎంతో సింగ్ కృషి చేశారని 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కును అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీ గారిది అని ప్రశంసించారు. ఇక ఎన్నికల్లో శాసనసభకు పోటీ చేసేందుకు 25 ఏళ్ల వయసు నిబంధన ఉందని, 21 ఏళ్లు పూర్తి చేసుకున్న వారికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తే యువత రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉంటుందని విద్యార్థులకి తెలిపారు. మాక్ అసెంబ్లీలో ఇలాంటి బిల్స్ ను పాస్ చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### తాను ఎలాంటి వాంఙ్మూలం

## ఇవ్వలేదు

మొదటిపేజీ తరువాయి

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ప్రభుత్వాధికారులపై దాడి కేసులో చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న నరేందర్ రెడ్డిని గురువారం న్యాయవాదులు కలిశారు. వారి ద్వారా కోర్టుకు నరేందరరెడ్డి అఫిడవిట్ పంపించారు. నేను పోలీసులకు ఎలాంటి వాగ్మూలం ఇవ్వలేదు. రిమాండ్ రిపోర్టులో పోలీసులు చెప్పినవన్నీ నిజం కాదు. నా స్టేట్‌మెంట్‌ను పరిగణనలోకి తీసుకొని విచారణ చేయాలి' అని కోర్టుకు పంపించిన అఫిడవిట్‌లో నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం కేబీఆర్ పార్క్ వద్ద మార్నింగ్ వాక్ చేస్తున్న సమయంలో తనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బలవంతంగా కారులో ఎక్కించి వికారాబాద్ డీటీసీకి తీసుకెళ్లారు. ఆ సమయంలో పోలీసులు నా స్టేట్‌మెంట్ తీసుకోలేదు. కోర్టులో హాజరుపరిచే 10 నిమిషాల ముందు కొన్ని పేపర్లపై నా సంతకాలు తీసుకున్నారు. నన్ను అక్రమంగా ఈ కేసులో ఇరికించారు. అరెస్టుకి ముందు నాకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు. కేటీఆర్ సహా ఇతర ముఖ్యనేతల అదేశాలతో దాడులు చేయించినట్లు పోలీసులు కట్టుకథ చెప్పారు. మరో వైపు నరేందర్‌రెడ్డిని 7 రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు వికారాబాద్ జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సోమవారం విచారణ జరగనుంది.

# ప్రభుత్వాన్ని అస్థిరత పరిచే కుట్ర

## బిఆర్ఎస్ దుష్ట పాలనలో వేములఘాట్‌లో రైతు ఆత్మార్పణ

**రైతులకు సంకెళ్లు... దళితులను ట్రాక్టర్‌తో తొక్కించిన ఘటనలు మరిచారా?**

**లగచర్ల ఘటనలో ఎవరినీ ఉపేక్షించం**

**రైతుల సమస్యలు వినడానికి, పరిష్కరించడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది.**

**రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

తెలుగు వెలుగు కూసుమంచి నవంబర్ 14

హైదరాబాద్ :- రాష్ట్ర ప్రభుత్వాన్ని,పరిపాలనను అస్థిరత పరచాలన్న కుట్ర జరుగుతోందని , అధికారం కోల్పోయామన్న అక్కసుతో అమాయకులైన రైతులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని బి ఆర్ ఎస్ ప్రయత్నిస్తోందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. చిల్లర, అవకాశవాద, కుట్రపూరిత రాజకీయాలతో మనుగడ సాగించలేరనే విషయాన్ని బిఆర్ఎస్ గుర్తించాలని హితవు పలికారు.పార్టీ ఉనికి కోసం అమాయక రైతులను బలిపెట్టవద్దని ఆ పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేశారు.లగచర్ల ఘటనలో ఎవరినీ ఉపేక్షించబోమని , చట్టం తన పని తాను చేసుకుంటూ వెళ్తుందని , గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. లగచర్లలో ప్రజలు, అక్కడి రైతుల సమస్యలు తెలుసుకోవడానికి జిల్లా కలెక్టర్‌తో సహా అధికారులు వెళ్లినపుడు, ఎలాంటి చర్చకు ఆస్కారం ఇవ్వకుండానే దాడికి పాల్పడడం నీచం, అత్యంత హేయమైన చర్య జిల్లా కలెక్టర్, ఇతర అధికారులపై రాళ్లు, కర్రలతో దాడి చేశారంటే దానివెనుక భారీ కుట్ర కోణం దాగి ఉందని అర్థమవుతుంది.రైతులు తమ సమస్యలను చెప్పుకోవడానికి , స్థానికుల సమస్యలను వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ ఈలాంటి కుట్రపూరితచర్యలకు పాల్పడడం దురదృష్టకరం.రైతులను నష్టపెట్టాలన్నది ఈ ప్రభుత్వ ఉద్దేశం కాదు, వారి సమస్యలను వినడానికి ,పరిష్కరించడానికి ఈ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. ప్రజాస్వామ్య యుతంగా వెళ్తుంది.రైతుల ముసుగులో అధికారులను చంపే ప్రయత్నం చేయడం మంచిపద్ధతి కాదు . లగచర్ల సంఘటను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంటుంది.ఈ రోజు అధికారులపై దాడి జరిగినట్లు గానే ..రేపు రాజకీయ నాయకులకో, ప్రజలకో జరిగితే ప్రభుత్వం ఉపేక్షించదు.జిల్లాకు మెజిస్ట్రేట్‌గా ఉన్నకలెక్టర్ పైనే హత్యాయత్నం చేయడానికి కుట్ర పన్నారు.అధికారుల మీద దాడి అనేది మనమీద మనం దాడి చేసుకున్నట్లే!రైతుల ముసుగులో కొంతమంది గులాబీ గూండాలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారు.దీనివెనుక ఎవరున్నారో అందరికీ తెలుసు.కుట్రపూరితంగా అధికారులను రైతులకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారు.గులాబీ గూండాల కుట్రలను రైతాంగం అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను ప్రజలను కాపాడుకున్నట్లే,



అధికారులను కాపాడుకోలేకపోతే పని చేయడానికి ఏ అధికారి ముందుకు వస్తారు? బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారం వెలగబెట్టిననాడు ఇదే పద్దతి చేశారా? బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో జరిగినట్లుగా సమస్య చెప్పుకోవడానికి వచ్చిన రైతులకు బేడీలు వేయలేదు.గడచిన 11నెలలుగా ప్రతి విషయంలోనూ ప్రజాస్వామ్య యుతంగా ప్రజల సమస్యలను విని పరిష్కరిస్తున్నాం,బి ఆర్ ఎస్ పదిసంవత్సరాల నియంతృత్వ పాలనలో ఖమ్మం జిల్లాలో మిర్చి రైతులకు బేడీలు వేశారు.ఇసుక దందాలకు అడ్డువస్తున్నారని సిరిసిల్ల నియోజకవర్గం నేరెళ్లలో దళితులను ట్రాక్టర్‌తో తొక్కించి పోలీసు స్టేషన్‌లో థర్డ్ డిగ్రీ ప్రయోగించి హింసించారు.మల్లన్న సాగర్ విషయంలో రైతులకు పెట్టిన బాధలు వర్ణణాతీతం. ఆ నాటి ప్రభుత్వం పెట్టిన బాధలను భరించలేక ఏకంగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.వేలాది కుటుంబాలు వీధిన పడ్డాయి.ఆనాటి ప్రభుత్వం పెట్టిన హింసను భరించలేక 2021 జూన్ నెలలో వేములఘాట్ గ్రామ రైతు తూటుకూరి మల్లారెడ్డి, కూల్చివేసిన తన ఇంటిలోని కట్టెలను పోగుచేసి దానినే చితిగా మార్చుకొని తనకు తాను ఆ చితిమంటల్లో ఆత్మార్పణ చేసుకున్నాడు. మల్లన్న సాగర్‌లో రైతులను దేశద్రోహులుగా చిత్రీకరించారు.పిల్లా ,పాపా, ముసలి అనే తేడా లేకుండా రాత్రికి రాత్రి వారిని అరెస్ట్ చేసి సంకెళ్లు వేశారు. మల్లన్న సాగర్ విషయంలో రైతులకు సంబంధించి ఇలాంటి యధార్ధ కథనాలు కోకోల్లలు."అధికారం పోయిన ఏడాదిలోనే ఇంత అసహనం, అసాంఘిక శక్తులుగా మారిన బి ఆర్ ఎస్ నిజస్వరూపం ప్రజలకు అర్దమవుతోంది" అని అన్నారు.

# స్థానిక మైనార్టీ హాస్టల్లో ఏర్పాటు చేసిన ఎంసెట్ కోచింగ్

( అదిలాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

స్థానిక మైనార్టీ హాస్టల్లో ఏర్పాటు చేసిన ఎంసెట్ కోచింగ్ సెంటర్ ను జిల్లా పాలనాధికారి రాజర్షి షా గురువారం సందర్శించి విద్యార్థులకు దిశా నిర్దేశం చేసి అనంతరం కోచింగ్ సెంటర్ లో కల్పిస్తున్న మౌళిక వసతుల ను పరిశీలించారు.గురువారం జిల్లా పాలనాధికారి మైనార్టీ హాస్టల్ లో ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ కోచింగ్ సెంటర్ ను పరిశీలించారు ఎంపికకాబడిన 13 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎంసెట్ కోచింగ్ నిర్వహించడం జరుగుతుందనీ, 2%అం% ఇయర్ ఫైనలియర్ స్టూడెంట్స్ 100 మంది బాలురు, బాలికలకు ఉచిత కోచింగ్ ఇవ్వడం జరుగుతుందనీ ఆన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడించి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఇక్కడ మంచి నైపుణ్యత గల బోధన సిబ్బంది ఉన్నారని , పిల్లల ప్రాబ్లమ్స్ అర్థం చేసుకొని వారికి అన్ని విషయాలను అర్థమయ్యేలా బోధిస్తున్నారని, విద్యార్థులు చెపుతున్నారని ఇదే స్ఫూర్తి తో ఫ్యాకల్టీ ముందుకు వెళ్లాలని ఆన్నారు.నవంబర్ లో ప్రారంభించడం జరిగిందని, నవంబర్ నుండి మే వరకు సుమారు ఐదు నెలలు ఈ రెసిడెన్షియల్ ఫెసిలిటీ ఉంటుందని, దీనికి సంబంధించిన



నలుగురు కో ఆర్డినేటర్స్ కూడా ఉన్నారన్నారు. కోఆర్డినేటర్ డివైస్ ఓ , డైరెక్టర్ బిసి స్టడీస్ సెంటర్ ఎగ్జామ్ కోఆర్డినేటర్ ప్రిన్సిపల్ ప్రభుత్వ కళాశాల సైన్స్ , అకాడమిక్ కోఆర్డినేటర్ డిఐఓ కౌన్సిలింగ్ కోఆర్డినేటర్ గా ఉన్నారని,టెన్షన్ పడకుండా చదివితే ఎలాంటి కష్టమైన సబ్జెక్టు ఉన్న అది సులువుగా అర్థం అవుతుంది మీరు ఉస్మానియా %జీజు, చీ××ు% ఐఐటి వీటిపై మంచి శ్రద్ధ చూపించి రిజల్ట్ తీసుకురావాలని ఆశిస్తున్నానని ఆన్నారు.ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియెట్ కో ఆర్డినేటర్ రవీందర్, %ఎంఎంశీ% వెంకటేశ్వర్లు, బిసి స్టడి సర్కిల్ ప్రవీణ్, సూపర్వైజర్ లు, తదితరులు ఉన్నారు. షా గురువారం సందర్శించి విద్యార్థులకు దిశా నిర్దేశం చేసి అనంతరం కోచింగ్ సెంటర్ లో కల్పిస్తున్న మౌళిక వసతుల ను పరిశీలించారు.గురువారం జిల్లా



పాలనాధికారి మైనార్టీ హాస్టల్ లో ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ కోచింగ్ సెంటర్ ను పరిశీలించారు ఎంపికకాబడిన 13 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎంసెట్ కోచింగ్ నిర్వహించడం జరుగుతుందనీ, 2%అం% ఇయర్ ఫైనలియర్ స్టూడెంట్స్ 100 మంది బాలురు, బాలికలకు ఉచిత కోచింగ్ ఇవ్వడం జరుగుతుందనీ ఆన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడించి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఇక్కడ మంచి నైపుణ్యత గల బోధన సిబ్బంది ఉన్నారని , పిల్లల ప్రాబ్లమ్స్ అర్థం చేసుకొని వారికి అన్ని విషయాలను అర్థమయ్యేలా బోధిస్తున్నారని, విద్యార్థులు చెపుతున్నారని ఇదే స్ఫూర్తి తో ఫ్యాకల్టీ ముందుకు వెళ్లాలని ఆన్నారు.నవంబర్ లో ప్రారంభించడం జరిగిందని, నవంబర్ నుండి మే వరకు సుమారు ఐదు నెలలు ఈ రెసిడెన్షియల్ ఫెసిలిటీ ఉంటుందని, దీనికి సంబంధించిన నలుగురు కో ఆర్డినేటర్స్ కూడా ఉన్నారన్నారు. కోఆర్డినేటర్ డివైస్ ఓ , డైరెక్టర్ బిసి స్టడీస్ సెంటర్ ఎగ్జామ్ కోఆర్డినేటర్ ప్రిన్సిపల్ ప్రభుత్వ కళాశాల సైన్స్ , అకాడమిక్ కోఆర్డినేటర్ డిఐఓ కౌన్సిలింగ్ కోఆర్డినేటర్ గా ఉన్నారని,టెన్షన్ పడకుండా చదివితే ఎలాంటి కష్టమైన సబ్జెక్టు ఉన్న అది సులువుగా అర్థం అవుతుంది మీరు ఉస్మానియా ఐఐటి వీటిపై మంచి శ్రద్ధ చూపించి రిజల్ట్ తీసుకురావాలని ఆశిస్తున్నానని ఆన్నారుఈ కార్యక్రమంలో ఇంటర్మీడియెట్ కో ఆర్డినేటర్ రవీందర్, వెంకటేశ్వర్లు, బిసి స్టడి సర్కిల్ ప్రవీణ్, సూపర్వైజర్ లు, తదితరులు ఉన్నారు.

# ఉన్నత పాఠశాలలో స్వయం పాలనా దినోత్సవం

తెలుగు వెలుగు ప్రతినిధి. రాయికల్ నవంబర్ 14.

రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వయం పాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయు లై తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. క్రమశిక్షణ నైపుణ్యంతో కూడిన విద్య నేర్చుకునే విధానం గూర్చి తెలిపారు అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురి ని అలరించాయి విద్యార్థులు పాటలు నృత్య ప్రదర్శన ద్వారా ఉపాధ్యాయుల గొప్పతనాన్ని చాటిచెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ మాట్లాడుతూ క్రమశిక్షణ తో కూడిన విద్య నేర్చుకుంటూ విద్యార్థులు లక్ష్యం దిశగా అడుగులు వేయాలని కోరారు. అనంతరం బాగా బోధించిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె. రాజేశం, పి.రాజ శేఖర్, చెరుకు మహేశ్వర శర్మ, కె.ప్రశాంత్ పి.రమేశ్,ఎ.పద్మ,ఎ.రజిత,అర్షియాఫర్వీన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# డిసిసి కార్యాలయంలో చాచా నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పించిన సుడా చైర్మన్.

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 13)

దేశ స్వాతంత్ర్యం కోసం ఏంతో కష్టపడి, దేశ స్వాతంత్యనతారం సైతం దేశ మొట్టమొదటి ప్రధానిగా దేశానికి ఎంతో సేవచేసిన మహనీయులు పండిత్ జవహర్ లాల్ నెహ్రూ సేవలను భారత జాతి ఎన్నడూ మరిచిపోలేదని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నేడు నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ...స్వతంత్ర భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని నవంబర్ 14న భారతదేశమంతటా బాలల దినోత్సవంగా జరుపుకుంటామని గుర్తు చేసారు. నేటి బాలలే రేపటి పౌరులని గుర్తు చేసేదే బాలల దినోత్సవమని అన్నారు. అయన ఆశయ సాధనకోసం ప్రతీ ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు.




# కలెక్టరేట్ లో రెవెన్యూ ఉద్యోగుల నిరసన

## జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందచేశారు

సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో కలెక్టర్ సహా తహశీల్దార్ ఇతర అధికారులపై దాడిని ఖండిస్తూ, ట్రేసా రాష్ట్ర అధ్యక్షులు వంగా రవీందర్ రెడ్డి మరియు రాష్ట్ర కార్యదర్శి గౌతమ్ కుమార్ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లో రెవెన్యూ ఉద్యోగులు మంగళవారం నాడు నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు. రాములు కార్యదర్శి కిరణ్ కుమార్ గారలు మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా కలెక్టర్, తహశీల్దార్, ఇతర ఉద్యోగులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో భాగంగా గ్రామానికి వెళ్లిన అధికారులపై క్రిమినల్స్ తరహాలో మూకుమ్మడిగా దాడి చేయడం శోచనీయమని ఆక్షేపించారు. ఈ దాడికి పాల్పడిన వాళ్లందర్నీ వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేంత వరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులందరు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవడం ద్వారా తమ నిరసనను కొనసాగించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో రెవెన్యూ ఉద్యోగుల పైన దాడులు నిత్యకృత్యంగా మారాయని ఆందోళన వెలిబుచ్చారు. దాడులను అరికడుతూ రెవెన్యూ ఉద్యోగులకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం కఠిన చట్టాలు అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ కి కలసి వినతిపత్రం అందచేశారు నిరసన కార్యక్రమంలో %ూూ% పరమేశ్వర్. జిల్లా లోని తహసీల్దార్ లు రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రాములు.ఆయా విభాగాల పర్యవేక్షకులు కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, ఆయా మండల , డివిజన్ కార్యాలయ రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.తదుపరి జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ బాధ్యులపై తగు చర్యలు తీసుకోవలసిందిగా వినతి పత్రం సమర్పించారు.



# జమ్మికుంట బిజెపి సంస్థగత ఎన్నికల వర్క్ షాప్,పట్టణ కార్యవర్గ సమావేశం

**బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్...**

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 14)

సంస్థగత ఎన్నికల వర్క్ షాప్ పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ మాట్లాడుతూ...అధిష్టానం ఆదేశాల మేరకు బూత్ సాయి ఆ పై నాయకులు తమ రిఫరల్ కోడ్ పై 100 సభ్యత్వాలు తప్పకుండా సమయం లోపు పూర్తి చేయాలని కోరారు బూత్ అధ్యక్షులు బూత్ కమిటీలు వెంటనే అలాగే క్రియేసిల సభ్యత్వాలు ను నిర్వహించడానికి నాయకులు కార్యకర్తలు ని కోరడం జరిగింది ప్రతి కార్యకర్త పార్టీ సంస్థగత పని చేయాలని వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్ పల్లపు రవి ఠాగూర్ రాజేష్ అప్పం మధు యాదవ్ కొలకని రాజు ఇటిక్యాల స్వరూప తూడి రవిచంద్ర రెడ్డి కొమ్ము అశోక్ బచ్చు శివకుమార్ మోడెం రాజు రావుల శ్రీనివాస్ బల్సుకురి రాజేష్ కొండ్లె నాగేష్ ఎర్ర వెంకటేష్ ముకుంద సుధాకర్,వేముల జగన్, ఉడుగుల మహేందర్,కొండపర్తి ప్రవీణ్, తాటి కంటి మల్లేష్,వీణవంక శివ, అప్పల రవీందర్,యాంసాని సమ్మయ్య, బొజ్జ శరత్, మిలుకురి రాజు, తదితరు పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గురువారం రోజుపెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశంలో అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ హర్ష, అదనపు కలెక్టర్ జే. అరుణ , డి. వేణు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, కేంద్ర ప్రాయోజిత పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. నేషనల్ హెల్త్ మిషన్ ఈ పథకం కింద వచ్చిన నిధులను సక్రమంగా వినియోగించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాల్సిందిగా సూచించారు.ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు చర్యలు తీసుకోవాలని, పాఠశాలలకు పర్యవేక్షణ చేపట్టాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం సమగ్ర శిక్ష అభియాన్ నిధులు సక్రమంగా వినియోగించాల్సిందిగా సూచించారు.రహదారి మరియు ఇండ్ల నిర్మాణం ప్రధాన మంత్రి ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేయాలని, వీటి నిర్మాణం నాణ్యంగా ఉండాలని ఆదేశించారు.పోషకాహారం అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న పోషకాహారం నాణ్యతను పరిశీలించాల్సిందిగా, చిన్నారుల పోషక లోపాలను తగ్గించేందుకు అదనపు పోషకాలు అందించాలన్నారు.పథకాల ప్రచారంప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం, ముద్రా రుణాలు వంటి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అర్హులందరికీ రుణాలు పొందే అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రతి మూడు నెలలకు దిశా కమిటీ సమావేశం నిర్వహించి, అభివృద్ధి పనులను సమీక్షిస్తామని, పెద్దపల్లి ప్రాంతానికి మరింత న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



## నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి ఆలయంలో
# విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

సదాశివపేట మండలంలో నిజాంపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ...గ్రామ ప్రజలంతా ఐకమత్యంగా ఉండి దేవాలయాలను పునర్నిమించుకోవడం భక్తులకు ఆధ్యాత్మిక చింతన కలుగజేస్తుందన్నారు... ఆలయ కమిటీ సభ్యులు చింత ప్రభాకర్ గారిని శాలువాతో సన్మాంచారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపిటిసి మాధవరెడ్డి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోల్ల ఆంజనేయులు ,మాజీ సర్పంచులు కరుణాకర్ ,లక్ష్మారెడ్డి ,సొసైటీ డైరెక్టర్ విట్టలరెడ్డి ,మండల నాయకులు కుమ్మరి నర్సింహులు ,చిక్కుల మల్లేశం ,తదితరు నాయకులు పాల్గొన్నారు...



## డిసిసి కార్యాలయంలో
# చాచా నెహ్రూ జయంతి వేడుకలు

**డిసిసి కార్యాలయంలో ఘనంగా**

**శ్రీ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారి జయంతి వేడుకలు..**

**పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..**

**నవంబర్ 14 తెలుగు వెలుగు ఖమ్మం**


ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ ప్రధమ ప్రధానమంత్రి శ్రీ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య,నాగండ్ల దీపక్ చౌదరి, గౌస్,కోత్తా సీతారాములు, ఓబిసి సెల్ పట్టణ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్,పాలకుర్తి నాగేశ్వరరావు, భూక్యా సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...



# నూతన దంపతులను ఆశీర్వదించిన లంబాడా లైవ్ ఐక్యవేదిక సభ్యులు

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 14 )**

కరీంనగర్ జిల్లా ఏ ఎం ఆర్ కన్వెన్షన్ లో భీమదేవరపల్లి సబ్ రిజిస్టర్ జరుపుల వసంత కిషన్ నాయక్ కుమార్తె డాక్టర్ శివాని, డాక్టర్ అంకిత్,వివాహానికి హాజరైన లంబాడా లైవ్ ఐక్యవేదిక, స్టేట్ ఆర్గనైజర్ సెక్రెటరీ బానోత్ రవీందర్ నాయక్ ఉమ్మడి జిల్లా లంబడ లైవ్ ఐక్యవేదిక కోఆర్డినేటర్ లావుడియా రాజు నాయక్ బంజారా సేవా సంఘం అధ్యక్షులు వీఎన్ ప్రొఫెసర్ సురేష్ లాల్ యూత్ వింగ్ జిల్లా ఇన్చార్జ్ కరంతోట్ తిరుపతి నాయక్ మండల్ అధ్యక్షులు సుమన్ నాయక్ వనిత రవినాథ్ గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్ ధరమ్ సింగ్ సింగ్ భారతి భాయి సాఫ్ట్వేర్ ఇంజనీర్ ధన్ రాజ్ నాథ్ రిటైర్డ్ హెడ్మాస్టర్ విమల జెట్ మాల్ యూత్ అధ్యక్షుడు లంబాడ లైఫ్ ఐక్యవేదిక హనుమకొండ ఇంచార్జ్ మోహన్ నాయక్, రిటైర్డ్ సీఐ లచ్చి రామ్, నాయక్ ఎస్బిఐ క్యాషియర్ సంతోష్, పంచాయతీ సెక్రెటరీ జోహార్ లాల్, యూనియన్ బ్యాంక్ జిఎం సుగుణ, జుమ్మిలాల్ గోవిందు, అరుణ నాగరాణి, స్టాఫ్ రిపోర్టర్ డాకు నాయక్, రవి నాయక్ డాక్టర్ ఉదయ్ సింగ్,మొదలైన వారు పాల్గొని దంపతులను ఆశీర్వదించారు... మా కుమార్తె డాక్టర్ శివాని డాక్టర్ అంకిత్ మ్యారేజ్ కి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన భీమదేవరపల్లి సబ్ రిజిస్టర్, జరుపులా వసంత కిషన్ నాయక్.



## ప్రతి ఒక్కరూ సంపూర్ణంగా ఉండాలంటే ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లు దూరం ఉండాలి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి మండలం కుల్పుగూరు గ్రామంలో గ్రామపంచాయత్ నందు జిల్లా పొగాకు నియంత్రణ సూపర్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డిమాట్లాడుతూ పొగాకు సేవనం ద్వారా కలిగే అనార్ధల పైన గ్రామస్తులతో మాట్లాడారు గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు పాఠశాలకు సందర్శించి విద్యార్థి విద్యార్థులకు పొగాకు ఉత్పత్తులను దూరంగా ఉండాలని కోరారు ప్రతి ఒక్కరూ సంపూర్ణంగా ఉండాలంటే ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లు దూరం ఉండాలని విజ్ఞప్తి చేసినారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శారద గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు




# తెలంగాణలో ప్రతి ఆలయ పాలకవర్గం నాయీబ్రాహ్మణుడు సభ్యుడిగా నియమించాలి.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఆలయ పాలకవర్గంలో నాయీబ్రాహ్మణుడు సభ్యుడిగా ఉండే విధంగా ప్రత్యేక జీవో ఇచ్చింది.**

**గుంజపడుగు హరిప్రసాద్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక**

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 14)**





తెలంగాణ ప్రభుత్వం నాయీబ్రాహ్మణులు ప్రతి గుడికి చేస్తున్న సేవలను గురించి ఇక్కడ వేసే ఆలయ కమిటీలలో విదిగా ఒక నాయీబ్రాహ్మణ సభ్యుడు ఉండే విధింగా ప్రత్యేక జీవో ఇవ్వాలని తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక గుంజపడుగు హరిప్రసాద్ ఈ రోజు జరిగిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు.అంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్కడి నాయీబ్రాహ్మణులకు గుడితో ఉన్న ప్రాధాన్యతను గ్రాహించే ప్రతి గుడిలో పాలకవర్గ సభ్యులుగా నాయీబ్రాహ్మణులు ఉండే విధంగా ప్రత్యేక జీవో ను ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ మధ్యలో కలియుగ దైవమైన తిరుమల తిరుపతి దేవస్థానానికి రెండవ సారి టిటిడి పాలకవర్గ సభ్యుడిగా నాయీబ్రాహ్మణులకు అవకాశం కల్పించేందుకు అక్కడి ప్రభుత్వానికి తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నాము అని తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు...తెలంగాణ ప్రభుత్వం రెండు రోజుల కిందట 20 ఆలయాలకు పాలకమండలి నియమించాలని దేవాదాయశాఖ ఒక నోటిఫికేషన్ ఇచ్చింది.ఇచ్చినటువంటి నోటిఫికేషన్ రద్దు చెయ్యాలని తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది.నాయీబ్రాహ్మణలకు ఆలయానికి వృత్తిధర్మమైన సంబధం ఉంది ఈ రాష్ట్రంలో నాయీబ్రాహ్మణుడు సేవలు చేయని గుడి అంటు ఉండదు.భగవంతుడు నిద్ర లెవలన్న దేవుడిని నిద్ర పుచ్చులన్న నాయీబ్రాహ్మణ వాయించే సోన్నాయి అవసరం.అదేవిధంగా ప్రతి గుడిలో నాయీబ్రాహ్మణుడి సేవాలు అవసరం ఒక్కుడికి భగవండికి మధ్యలో నాయీబ్రాహ్మణుడు ఉంటాడు..ప్రతి ఆలయంలో మా నాయీబ్రాహ్మణుడు సభ్యుడిగా ఉండటం ద్వారా ఆలయంలో నాయీబ్రాహ్మణులు ఎదుర్కుంటున్న సమస్యలు మరి ముఖ్యంగా కళ్యాణకట్టలలో ఉన్న సమస్యలు ప్రభుత్వం దృష్టికీ తీసుకునే పరిష్కారం చేసే అవకాశం ఉంటుంది నాయీబ్రాహ్మణులకు రాజకియంగా తగ్గిన గుర్తింపు వస్తుందని వారు అన్నారు.ఆంధ్రప్రదేశ్ లో నాయీబ్రాహ్మణులకు తగిన ప్రాధాన్యత దొరుకుతుంది కాని తెలంగాణలో మాత్రం నాయీబ్రాహ్మణులకు కనీస గుర్తింపు ఇవ్వడం లేదు ఇక్కడి ప్రభుత్వం.అభివృద్ధిలో తెలంగాణ దేశానికి ఆదర్శం అని చెబుతాం కానీ నాయీబ్రాహ్మణుల అభివృద్ధి కార్యక్రమాలలో మాత్రం ఈ దేశానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంమే ఆదర్శం అని చెప్పాలి.ముప్పై యూటూబ్ చానల్స్ వల్లనే గత ప్రభుత్వం పడిపోయిందని అందరికీ తెలుసు కానీ ఈ రాష్ట్రంతో దాదాపు ఒకలక్ష సెలూన్స్ ఉన్నాయి అంటే మేము లక్ష యూటూబ్ చానల్సతో సమానం అని అర్థం ప్రభుత్వాలు మంచి చేస్తే మంచిని ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తే అంతే పేద్ద ఎత్తున చేడును కూడ ప్రచారంలో చేస్తామని వారు అన్నారు.ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తే అంతే పేద్ద ఎత్తున చేడు అయితే చెడును మంచి చేస్తే పంచిని మా క్షౌరశాలల ద్వారానే ప్రచారం జరుగుతుందని వారు అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసి నాయీబ్రాహ్మణుకు ఆంధ్రప్రదేశ్ తరహాలో ప్రత్యేక జీవో ఇవ్వకపోతే తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక ఉద్యమ కార్యచరణ రూపొందించుకోని అన్ని ఆలయాలు తిరిగి ఈ రాష్ట్రంలో ఉన్న నాయీబ్రాహ్మణులను అందరినీ కలుపుకుని జీవో సాధించేవారకు ఉద్యమం చేస్తామని వారు అన్నారు..ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవుదుర్తి విజయ్ కుమార్ జిల్లా నాయకులు మల్లెంకి శ్రీనివాస్, శ్రీరాముల రమేష్, గడ్డం అంజన్న, అదిములం మహేష్, కోత్వల అశోక్, గుంజపడుగు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్ల పందాలను ప్రారంభించిన గిడ్డంగుల శాఖ చైర్మన్

**చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్..**

**తెలుగు వెలుగు ఖమ్మం**

ఎట్ల పందాల పోటీలను ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.. పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న ఎడ్ల పందాల పోటీలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్తీక పౌర్ణమి కి ఎద్దుల పోటీలను రాజేశ్వర పురం గ్రామంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.పల్లె వాతావరణం లో పోటీలు నిర్వహించడం వల్ల ఐక్యత పెరుగుతుందని వారు తెలిపారు..



# గణపేశ్వర స్వామిని పూలతో అలంకరణ

**కూసుమంచి తెలుగు వెలుగు**

కూసుమంచి మండల కేంద్రంలో కాకతీయుల కాలం నాటి గణపేశ్వరాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయ కమిటీ స్వామివారిని పూలతో అలంకరించి భక్తులకు దర్శనము కల్పించినారు రేపు కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపాల వెలుగులతో సూపర్ ఆకట్టుకునే విధంగా ఆర్చి ముందు పూల తో అలంకరణ చేయించినారు యా ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో మరియు ఆలయ కమిటీ వారు పాల్గొన్నారు



# దేశం మరువని దార్శనికుడు జవహర్ లాల్ నెహ్రూ..

**నేటి బాలలే రేపటి భవిష్యత్తు అని నమ్మిన మహనీయుడాయన...**

**రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పథంలో తెలంగాణ..**

**26 రోజులపాటు రాష్ట్రంలో ప్రజాపాలన విజయోత్సవాలు..**

**నీలం మధు ముదిరాజ్**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

భారతదేశ తొలి ప్రధానిగా, రాజనీతిజ్ఞుడుగా దేశ అభివృద్ధికి పునాదివేసిన దేశం మరువని దార్శనికుడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.పండిత్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని గురువారం చిట్కుల్లోని నీలం మధు క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల కబంధ హస్తాల నుంచి విముక్తి కలిగిన భారత దేశ తొలి ప్రధానిగా దేశాన్ని అన్ని రంగాల్లో మహోజ్వల ప్రగతి సాధించేలా పాలన కొనసాగించారన్నారు. పంచవర్ష ప్రణాళికలను రూపొందించి ఆధునిక భారతం అభివృద్ధిలో దూసుకుపోయే విధంగా కృషి చేశారని కొనియాడారు.నేటి బాలలే రేపటి భవిష్యత్తు అని నమ్మిన నెహ్రూ ను చిన్నారులంతా ముద్దుగా చాచా నెహ్రు అని సంబోధిస్తారని ఆ మహానేత జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు.ఆ మహనీయుడు నెహ్రూ స్ఫూర్తితో తెలంగాణలో ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో నిర్వీర్యమైన రంగాలను ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో మళ్లీ అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయన్నారు. ఏడాదిలో జరిగిన అభివృద్ధిని ప్రజాక్షేత్రంలో తెలియజేయడానికి నెహ్రూ జయంతి నుంచి 26 రోజులపాటు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రజా పాలన దినోత్సవం లో భాగంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ సైనికుడు ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని స్పష్టంగా వివరిస్తూ విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.






# వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలి

## మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి మచ్చా రామలింగారెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

రాష్ట్ర అధ్యక్షులు %ఘ్రాౌజీఖ% ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తామని జర్నలిస్టులకు కనీస సౌకర్యాలు ఇళ్లపట్టాలు ఇల్లు నిర్మించి ఇవ్వాలని పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ రాబోవు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని జర్నలిస్టులందరూ సహకరించాలని మచ్చా రామలింగారెడ్డి %ఘ్రాౌజీఖ% రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపునిచ్చారు అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు %ఘ్రాౌజీఖ% ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి పాల్గొని లాంచనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకి రవి ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో విజయరాజు, జానీ, షాకీర్, లోకరాజు, సాయినాథ్ రెడ్డి, ఇతర జర్నలిస్టుల నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథి రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు వెంటనే మంజూరు చేయాలని ఇందుకోసం కొత్త జీవోను విడుదల చేయాలని నిబంధనలు సడలించి యూట్యూబ్ ఛానల్స్ చిన్న పత్రికలు అందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలని సీనియర్ జర్నలిస్టులు జర్నలిస్టులకు ఇవ్వాలని కోరారుఅన్ని కులాల మాదిరిగానే జర్నలిస్టులను ప్రత్యేకంగా గుర్తించి జర్నలిస్టులకు ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటు చేసి జర్నలిస్టు కుటుంబాలకు, పిల్లలకు ఉన్నత చదువులకు ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు మహిళలకు లోన్ల సౌకర్యం కల్పించాలని కోరారు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి జర్నలిస్టులకు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు జీవో విడుదల చేయాలని అన్నారు.వర్కింగ్ జర్నలిస్టు పిల్లలందరికీ అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ఉచిత విద్యను అన్ని కార్పరేట్




స్కూల్లో అందజేయాలని ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేక జీవో విడుదల చేయాలని మచ్చా రామలింగారెడ్డి డిమాండ్ చేశారురాష్ట్రంలో జర్నలిస్టుల ఐక్యంగా జర్నలిస్టుల సమస్యల కోసం అందర్నీ కలుపుకొని పోరాటం కొనసాగిస్తామని జర్నలిస్టులందరూ సహకరించాలని మచ్చా కోరారు అనంతపురం జిల్లాలో వచ్చే నెల మొదటి వారంలో సభ్యత్వ నమోదు అనంతరం జిల్లా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కమిటీకి ఎన్నికలు నిర్వహించి నూతనంగా కమిటీని ఏర్పాటు చేస్తామని మచ్చా అన్నారు సమావేశ అనంతరం జర్నలిస్టులకు సభ్యత్వం రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రాజు, రమేష్, జి.శ్రీధర్, మొహమ్మద్ రఫీ, త్యాగరాజు, తిరుపతయ్య దినేష్, ఉపేంద్ర, విజయ్, సాయికుమార్, జె.నాగరాజు, జి.రాము పెద్ద ఎత్తున ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు చిన్న పత్రికలు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు %ఘ్రాౌజీఖ% ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అనంతపురం జిల్లా శాఖ

## శాతవాహన విశ్వవిద్యాలయం స్థాయి షాట్ పుట్ లో స్వర్ణ పతకం సాధించిన హుజరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, విద్యార్థిని.

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 14)**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుజరాబాద్ లో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న అడబాల రాజీ అనే విద్యార్థిని ,తేదీ 13. 11 .2024 రోజున శాతవాహన విశ్వవిద్యాలయం కరీంనగర్లో నిర్వహించిన విశ్వవిద్యాలయ స్థాయి క్రీడా పోటీల్లో షాట్ పుట్ ఈవెంట్లో ప్రథమ స్థానం సాధించి స్వర్ణ పతకం పొందినట్లు మరియు త్వరలో జరగబోయే జాతీయస్థాయి విశ్వవిద్యాలయాల క్రీడా పోటీల్లో శాతవాహన విశ్వవిద్యాలయం తరపున ఈ విద్యార్థిని షాట్ పుట్ ఈవెంట్లో పాల్గొన నున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా దేవి మరియు క్రీడా సమన్వయకర్త శ్రీమతి మంగమ్మ ఈ సందర్భంగా తెలియజేశారు...ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఈ రోజు కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ అభినందించారు...ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మల్లారెడ్డి, అకాడమిక్ సమన్వయకర్త లింగారెడ్డి, సమన్వయకర్త , ఐ క్యు ఏ సి సమన్వయకర్త డాక్టర్ రేణుక ,కళాశాల అధ్యాపకులు డాక్టర్ మహిపాల్ రెడ్డి, డాక్టర్ స్వరూప రాణి డాక్టర్ సుమలత, డాక్టర్ ఝాన్సీ రాణి , రమ, పల్లవి,శ్రీధర్ ,సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తుల అరెస్ట్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని దండుపల్లి సమీపంలో గంజాయి విక్రయిస్తున్నారని పోలీసులకు సమాచారం రాగా...సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గంజాయి విక్రయిస్తున్న బీహార్ మరియు ఒడిషా రాష్ట్రానికి చెందిన రంజన్ కుమార్,శ్రీధర్ ల నుంచి 10 కిలోల 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన నిందితులకు గంజాయి అలవాటు ఉండడంతో అలాగే సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో దండుపల్లి మరియు మనోహరాబాద్ చుట్టూ ఉన్న పారిశ్రామిక వాడలలో పనిచేసే వారికి మరియు యువకులకు విక్రయించాలని నిర్ణయించుకొని గంజాయిని అమ్మడం మొదలు పెట్టడం జరిగింది.ఈ క్రమంలో భాగంగా జీడిపల్లి శివారులో గల జాతీయ రహదారి-44 సమీపంలో గంజాయి విక్రయిస్తున్న ఇరువురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మీడియాతో తెలిపారు.అలాగే ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగకృష్ణ, ఎస్సైలు శివానందం, సుభాష్ గౌడ్ లను మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అభినందించారు....




## నేటి బాలల చేతుల్లోనే... రేపటి మన దేశ భవిష్యత్!!.

### చిల్డ్రన్స్ డే సంబరాల్లో పాల్గొన్న

### %వీణ=% ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్.

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**


పటాన్ చెరు పట్టణంలో బాలల దినోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. ముదిరాజ్ భవనంలో యూరో కిడ్జీ స్కూల్ ప్రిన్సిపాల్ మహేష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి %వీణ=% ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి బాలల చేతుల్లోనే రేపటి మన దేశ భవిష్యత్ ఉందని అన్నారు. చిన్నారులు మంచి పౌరులుగా ఎదిగేలా పాఠశాలల్లో చక్కని పునాదులు వేయాలని అభిప్రాయపడ్డారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం మాదిరి ప్రిథ్వీరాజ్ చిన్నారులకు బహుమతులు అందించారు.




## ఉద్యోగ ఉపాధ్యాయులకు సెలవు పెట్టుకునే అవకాశం ఇవ్వాలి.

### టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ విజ్ఞప్తి.

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 14 )**



రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కులగణన సర్వే లో పాల్గొంటున్న ఉద్యోగులకు అత్యవసర, ఆరోగ్యకర పరిస్థితుల్లో సెలవు పెట్టుకునే వీలు కల్పించాలని, రేపు కార్తిక పౌర్ణమి సందర్భంగా వారికి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ.ఖాద్రీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు...ఈసందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో చేపడుతున్న కులగణన సర్వేకు ఉద్యోగ ఉపాధ్యాయుల పూర్తి చేస్తున్నారని, కొందరు అధికారులు త్వరగా చేయాలని హడావుడి చేయటం సరికాదన్నారు.ఒక్కొక్క ఫ్యామిలీ షీట్ ఫిల్ చేయాలంటే 30 నిముషాలు పడుతుందని సర్వే గడువును పొడిగించాలని కోరారు. కొన్ని చోట్ల సెలవు దినాల్లో ఉదయం నుంచి సాయంత్రం 9 వరకు సర్వే చేయాలని అంటున్నారని ఉపాధ్యాయులు వాపోతున్నారు. ఇలాంటి నిర్బంధకర ఆదేశాలు చేయడం సరికాదని తక్షణమే సామరస్య వాతావరణం నెలకొల్పుకొని ముందుకు సాగేటట్లు అధికారులు చొరవ చూపాలని కోరారు....ఎం.ఏ.ఖాద్రీ, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు...

## నివాళులర్పించిన దయాకర్ రెడ్డి

### రాఘవరావు తండ్రి మృతదేహానికి దయాకర్ రెడ్డి నివాళులు


**14 తెలుగు వెలుగు ఖమ్మం**

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పీఎ) రాఘవరావు తండ్రి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తెల్లవారుజామున మరణించారు. మృతి విషయం తెలుసుకున్న క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. నివాళులు అర్పించిన వారిలో కూసుమంచి ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి తదితరులు ఉన్నారు.



## బొంతపల్లిలో దారుణ హత్య

**తెలుగు వెలుగు ప్రతినిధి**



సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బొంతపల్లి విరభద్రనగర్ కాలనిలో తల్లి కొడుకును నడిరోడ్డుపై కత్తితో పొడిచిన హంతకుడు నాగరాజు 30సం, బీహార్ రాష్ట్రనికి చెందినవ్యక్తి మృతులు తల్లి కొడుకు సరోజదేవి 50సం,,అనిల్ 30సం ఉత్తరప్రదేశ్ రాష్ట్రనికి చెందినవారు.పాతగొడవలే కారణం అంటున్న స్థానికులు తన 2సంవత్సరాల కొడుకు చావుకి కారకులు వీళ్ళేఅని కక్ష పెంచుకొని హత్యాచేసిన హంతకుడు నాగరాజుసమాచారం అందుకున్న పోలీసులు హంతకుడిని పోలీస్ స్టేషన్ తరలించిన పోలీసులు





## హుజురాబాద్ డివిజన్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం.

### కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి.

**( తెలుగు వెలుగు కరీంనగర్ బ్యూరో నవంబర్ 14)**



కరీంనగర్ కమిషనరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు నందు గురువారంనాడు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ కి చెందిన పోలీసు అధికారులతో డివిజన్ స్థాయి నేర సమీక్షా సమావేశాన్ని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ ల యందు ఏర్పాటు చేయబడిన సీసీ కెమెరాలు పనిచేసేలా చూసుకోవాలన్నారు. పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ ని విరివిగా ఉపయోగించాలన్నారు. దీని వలన పాత నేరస్థులు పట్టుబడుటకు వీలుంటుందన్నారు...ఈ సమావేశంలో ఇతర అనేక అంశాలపై సమీక్ష నిర్వహించారు..తాళాలు వేసి వున్న ఇళ్లల్లో చోరీలకు పాల్పడ్డ దొంగలను పట్టుకోవాలన్నారు. భౌతిక నేరాలు ఎక్కువగా నమోదయ్యే ప్రాంతాల్లో దృష్టి కేంద్రీకరించి వాటిని అరికట్టేందుకు కృషి చేయాలనీ సూచించారు. మోసపూరిత నేరాలకు పాల్పడి , నమోదైన కేసుల్లో గల నిందితులపై గౌరవ కోర్టుల్లో వెంట వెంటనే ఛార్జ్ షీట్లు దాఖలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకునే జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆక్సిడెంట్ జోన్ మరియు బ్లాక్ స్పాట్ లను గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే హుజురాబాద్ డివిజన్ నందు గుర్తించిన ఆక్సిడెంట్ జోన్, బ్లాక్ స్పాట్ ల వివరాలు తెలుసుకున్నారు. డివిజన్ స్థాయిలో నమోదైన ఎస్ సి మరియు ఎస్ టి కేసులు , పోక్సో కేసులపై సమీక్షించారు.అక్రమ ఇసుక రవాణా , పి డి ఎస్ బియ్యం రవాణా , పేకాట వంటి వాటిపై ఉక్కు పాదం మోపాలన్నారు...చాలా కాలం నుండి పెండింగ్ లో వున్న కేసుల వివరాలు వాటికి గల కారణాలు తెలుసుకుని వాటిని పూర్తి చేయాలన్నారు. పెండింగ్ లో గల నాన్ బైలబుల్ వారెంట్స్ ని అమలు చేయాలన్నారు....రౌడీ షీటర్లు , హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.సమాజంలో పదే పదే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారితో పాటు , ప్రజలను మోసం చేసే వారి పై ఖచ్చితంగా షీట్లను తెరవాలన్నారు....ఏసీపీ లు శ్రీనివాస్, కాశయ్య , మాధవి , శ్రీనివాస్ జి హుజురాబాద్ డివిజన్ కి చెందిన ఎస్ హెచ్ ఓ అధికారులైన ఇన్స్పెక్టర్లు , ఎస్సై లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న

### రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,

### డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఖమ్మం బైపాస్ రోడ్డు విజయ్ నగర్ కాలనీ నందు కోండపల్లి గోవిందరావు-ఉషారాణి,కోల్లి శ్రీనివాసరావు-కళ్యాణి, దోబ్బల వెంగళరావు-వసంత్ గార్ల నూతన గృహ ప్రవేశ వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు..



## ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో ఫీజులపై ఉద్యమం

### ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్ ఫీజుల దోపిడీపై ఉద్యమం

### ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పి.వై.ఎల్) రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్

**కూసుమంచి తెలుగు వెలుగు కూస్మంచి నవంబర్ 14**

రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడి అడ్డు అదుపూ లేకుండా, తారాస్థాయికి చేరిందని ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పి.వై.ఎల్) రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్ అన్నారు. గురువారం పి.వై.ఎల్, పి.ఓ.డబ్ల్యు సంఘాల ముఖ్యుల సమావేశం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ ఫీజుల దోపిడి మూలంగా 3 నుండి 4 శాతం ప్రజలు పేదలుగా మారుతున్నారని జాతీయ కుటుంబ ఆరోగ్య సంస్థ సర్వేలో తెలిపిందన్నారు. అయినా పాలకులకు ఏమి పట్టడం లేదన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని, అలాగే హెల్త్ ఇన్స్యూరెన్స్ లో అవకతవకలు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అన్నారు. డయాగ్నొస్టిక్ సెంటర్లపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కోరారు. ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలని కోరారు. ఈ దోపిడీని అరికట్టేందుకు పి.వై.ఎల్, పి.ఓ.డబ్ల్యు రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు జై. ప్రేమ్ సింగ్ , ఎన్ వి రాకేష్, పి.ఓ.డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి, పి ఓ డబ్ల్యు పి వై ఎల్ నాయకులు టి.ఝాన్సీ మామిడాల వెంకటేష్ డి చందు అశోక్ పాల్గొన్నారు. రాకేష్, జిల్లా కార్యదర్శి, పి.వై.ఎల్




## 1లక్ష 50వేల రూపాయల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ నవంబర్ 14:**

రాయికల్ మండలం ఆలూరు గ్రామానికి చెందిన చింతకుంట మమత నరాల సంబంధిత సమస్యతో భాదపడుతుండగా గ్రామ నాయకులు మమత ఆరోగ్య పరిస్థితి ని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా, నిమ్స్ లో చికిత్స నిమిత్తం 1 లక్ష 50వేల రూపాయల ఎల్ ఓ సి ని సిఎం సహాయ నిధి ద్వారా మమత కుటుంబ సభ్యులకు జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్మన్ జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్ లు, నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పాలనా దినోత్సవం

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ నవంబర్ 14:**

రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వయం పాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. క్రమశిక్షణ నైపుణ్యంతో కూడిన విద్య నేర్చుకునే విధానం గూర్చి తెలిపారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని అలరించాయి. విద్యార్థులు పాటలు నృత్య ప్రదర్శన ద్వారా ఉపాధ్యాయుల గొప్పతనాన్ని చాటిచెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ మాట్లాడుతూ.. క్రమశిక్షణ తో కూడిన విద్య నేర్చుకుంటూ విద్యార్థులు లక్ష్యం దిశగా అడుగులు వేయాలని కోరారు. అనంతరం బాగా బోధించిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె.రాజేశం, పి.రాజ శేఖర్, చెరుకు మహేశ్వర శర్మ, కె.ప్రశాంత్ పి.రమేశ్, ఎ.పద్మ, ఎ.రజిత, అర్షియాఫర్వీన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మైతాపూర్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ నవంబర్ 14:**

రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు భోదించారు. పాఠాలు భోదించిన విద్యార్థులు వారి అనుభావాలను సమావేశంలో చెప్పారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేముల మధు, కల్వకోట కార్తీక్, వేమూగంటి గిరిధర్, అంతడుపు గంగారాజం, కొండూరి రజినీకాంత్, సిద్దె గంగారాజం, రాపర్తి నర్సయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజా పోరాటాలను బలపర్చండి

### సిపిఎం పార్టీకి విడివిడిగా విరాళాలు ఇవ్వండి

**తెలుగు వెలుగు ప్రతినిధి**



ప్రజా పోరాటాల సారధి ప్రజా పోరాటాలను బలపర్చండి సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలకు విడివిడిగా విరాళాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది జనవరి 25 నుంచి 28 వరకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు జరుగుతున్న సందర్భంగా ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో ఇంటింటికి సిపిఎం ప్రచారం నిర్వహించడం విడివిడిగా విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామికరంగాన్ని వ్యవసారంగాని దివాలా తీశాయి, విద్య వైద్యం సామాన్యులకు సామాన్యులకు అందని ద్రాక్షల మారింది, ఆర్థిక అసమానతలు పెద్ద ఎత్తున పెరిగాయి పెరిగాయనిఆయన అన్నారు ప్రజలు చమటోడ్చి నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం అంబానీ, ఆదాని లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా అమ్మేస్తుంది. దేశంలో ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులపై, రాష్ట్రాల హక్కులపై, రాజ్యాంగంపై దాడి జరుగుతుంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి పేద, మద్యతరగతి ప్రజలపై మోయలేని భారాలు మోపుతుంది. కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై, ప్రభుత్వ రంగ రక్షణ కోసం సిపిఐ(ఎం) ఉద్యమిస్తుంది. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను లేబర్ కోడ్స్ పేరుతో కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని అన్నారు రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు, కార్మికులు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు అనేక ఆశలు పెట్టుకున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుంది. హామీల అమలుకోసం సిపిఐ(ఎం) పోరాడుతుంది. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీలంగా పోరాడుతూనే రాష్ట్ర అభివృద్ధి కోసం సిపిఐ(ఎం) అనేక ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్నది. సమస్యలపై ప్రజలను సంఘటితపర్చుతూ, లౌకిక, ప్రజాస్వామ్య, విలువల పరిరక్షణకై మరియు అవినీతి, అధిక ధరలు, నిరుద్యోగంకు వ్యతిరేకంగా, కార్మిక, రైతాంగ హక్కుల రక్షణ కోసం, కనీస వేతనాల కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఐ(ఎం)ను ఆదరించి, అండగా నిలబడతారని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు సంగారెడ్డి జిల్లాలో సింగూర్ జలాలు సాగు, త్రాగుకు ఇవ్వాలని, జిల్లా సమగ్రాభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని సిపిఐ(ఎం) పోరాడింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెతుకుసీమ పోరుబాట పేరుతో పాదయాత్ర నిర్వహించాము. మెట్రోరైల్ మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు పొడగించాలని పటాన్చెరు నుండి సంగారెడ్డి వరకు సిపిఎం పాదయాత్ర నిర్వహించింది. విద్యా, వైద్యం, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, కాలుష్యం, రోడ్లు, నిమ్స్, భూములు కోల్పోయిన నిర్వాసితుల రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని, రైతాంగ, కార్మిక సమస్యలు, విద్యార్థులు, యువకులు, మహిళలు, ప్రజల సమస్యల పరిష్కారానికై నిత్యం పోరాడుతూ ముందుకు సాగుతున్న సిపిఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకురాలు మనీ పద్మ రమా సుజాత రజిత మల్లమ్మ ఎల్లమ్మ రాజు మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కార్తిక మాస పూజలు

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్**

కార్తీక మాసం పురస్కరించుకొని పెద్ద శంకరంపేట పట్టణంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో గురువారం మహిళలు ఉసిరి తులసి చెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఉసిరి తులసి చెట్ల వద్ద వత్తుల హోమం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి చెట్ల వద్ద పూలతో ప్రత్యేక అలంకారణ చేసి వేద బ్రాహ్మణ పండితులచే పూజలు చేశారు పూజలు అనంతరం ఆలయంలో ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకుని అక్కడే వనభోజనాలు నిర్వహించారు



## నేలకొండపల్లి, ఖమ్మంలో దయాకర్ రెడ్డి పర్యటన

**తెలుగు వెలుగు ప్రతినిధి**

నేలకొండపల్లి / ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి నేలకొండపల్లి మండలం, ఖమ్మం నగరంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లిలో జరిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నిమ్మగడ్డ నగేష్ ప్రథమ వర్ధంతి వేడుకలో పాల్గొని నివాళులు అర్పించారు. అదేవిధంగా శ్రీ వెంకటేశ్వర లేడీ ఎంపోరియంను ప్రారంభించారు. చెరువుమాదారంలో జరిగిన నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరేపల్లి రవి కుమార్తె, కుమారుని ఓణీల అలంకరణ, పంచెకట్టు వేడుకలో పాల్గొన్నారు. చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం ఖమ్మం నగరంలోని వై ఎస్ ఆర్ కాలనీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చింతల సుజాత దశదిన కర్మలో పాల్గొన్నారు. చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.





## నిరుపేదలకు అన్నదానం

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ నవంబర్ 14:**

రాయికల్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కీర్తిశేషులు ముంజ ధర్మపురి గౌడ్ సంవత్సరీకం కార్యక్రమాన్ని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు ముంజ సుజిత్, లలిత్ లు హెల్పింగ్ హీట్ ఫౌండేషన్ సహకారంతో పట్టణంలో గల నిరుపేదలకు అన్నదానం చేశారు. అన్నం కూరలు మరియు వాటర్ బాటిల్ తో సహ పేదలకు అందించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొన్నం శ్రీకాంత్ గౌడ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్, అడ్వకేట్ కొత్తపల్లి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## దేశ భవిష్యత్తులో విద్యార్థులు పాలుపంచుకోవాలి

### -ప్రగతి ప్రిన్సిపాల్ బాలె శేఖర్ పిలుపు.

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ నవంబర్ 14:**

రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ...దేశ భవిష్యత్తులో విద్యార్థులు పాలుపంచుకోవాలని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు పునాదులు వేస్తారని, దేశానికి ఉపయోగపడే గొప్ప మేధావులుగా ఎదగాలని, నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, కష్టమైనా ఇష్టంతో చదవాలని, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న పాఠశాల విద్యార్థులచే ప్రత్యేకంగా కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలె జయ శ్రీ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న దండు సురేష్

**తెలుగు వెలుగు ఖమ్మం నవంబర్ 14**

భారత్ కమ్యూనిస్ట్ పార్టీ నూరు వసంతాల సందర్భంగ ఖమ్మం రూరల్ మండలం సూర్యనగర్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాలుగొన్న ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ గారు జిల్లా కార్యవర్గసభ్యులు మిడకంటి వెంకట్ రెడ్డి గారు జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్ గారు శాఖ కార్యదర్శి ధరావత్ కృష్ణ గారు భాగం రంగారావు గారు ఉప్పల్ రెడ్డి గారు తదితరులు పాలుగొన్నారు



# ప్రజా పోరాటాలకు సిపిఎం పార్టీ సిద్ధమవుతోంది

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ .

**ఖమ్మం ప్రతినిది, తెలుగు వెలుగు నవంబర్ 14**

ప్రజా పోరాటాలకు సిపిఎం సిద్ధం అవుతుంది అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. ఈరోజు సిపిఎం ఖమ్మం 3 టౌన్ ఎనిమిదవ మహాసభ స్థానిక వర్తక సంఘం భవనంలో జరిగింది. మహాసభ కంటే ముందు మిర్చి మార్కెట్ నుండి బోస్ సెంటర్ మీదుగా వర్తకసంఘం భవనం వరకు ఎర్ర చొక్కాలు ఎర్ర చీరలు ధరించి భారీ ప్రదర్శన జరిగింది. ప్రదర్శన అనంతరం వర్తన సంఘం భవనం ఎదురుగా పార్టీ జెండాను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ఆవిష్కరించారు. మహాసభకు అధ్యక్ష వర్గంగా వజేనేపల్లి శ్రీనివాసరావు, ఎర్ర గోపి, పత్తిపాక నాగ సులోచన, ఎల్లంపల్లి వెంకట్రావు వ్యవహరించారు.అనంతరం జరిగిన మహాసభలో ప్రారంభ ఉపన్యాసం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించారు కేంద్రంలో మోడీ ప్రభుత్వం అంత ముందు ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకి సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు అలాగే బడా పెట్టుబడిదారులకు కొమ్ము కాస్త ఉన్నారు ఆదానీ అంబానీ ఆస్తులను పెంచుకుంటూ పోతున్నారు ఈ దేశంలో మతోన్మాద శక్తులను దేశంలో పెంచుతూ ముస్లింల మధ్య క్రిస్టియన్ల మధ్య హిందువుల మధ్య తగాదాలు పెడుతూ బిజెపి ప్రభుత్వం లబ్ధి చేకూరాలని చూస్తా ఉంది. ఈ మతోన్మాద శక్తులను గత ఎన్నికలలో ప్రజలు మోడీకి వ్యతిరేకంగా తీర్పునిచ్చారు మోడీ ఎన్నికలలో ప్రచారంలో భాగంగా 400 సీట్లు వస్తాయని మూడోసారి 400 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ప్రగల్భాల్ పలికారు కానీ పార్లమెంట్లో సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి 270 మ్యాజిక్ ఫిగర్ ను కూడా దాటలేకపోయింది కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో సీతారాం ఏచూరి గారి ఆధ్వర్యంలో ఇండియా బ్లాక్ ను ఏర్పాటు చేసి మోడీకి కట్టడి చేయడం జరిగింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైంది. కేవలం ఉచిత బస్సు 500 రూపాయలకే గ్యాస్ ఉచిత విద్యుత్తు అని చెప్పి ప్రకటించారు అవి కూడా ప్రజలకు అందరికీ అందడంలో విఫలమైంది చాలామందికి ఉచిత విద్యుత్ అందడం లేదు 500 రూపాయల గ్యాస్ అందడం లేదు అలాగే వృద్ధాప్య పింఛన్లు 2000 నుంచి 4000 రూపాయలకు పెంచుతామని చెప్పి అవి కూడా పెంచలేదు. ఇందిరమ్మ ఇల్లులు ఇస్తామని చెప్పి ఇంత మటుకు వాటికి



సంబంధించిన ప్రతిపాదనలేమి పెట్టడం లేదు ప్రజల నుంచి నేరుగా దరఖాస్తులు తీసుకునే విధానాన్ని చేయకుండా యాప్ ద్వారానే అప్లై చేసుకోవాలని చెప్పి చెబుతున్నారు ఇండ్లకు కూడా అర్హులని దరఖాస్తు చేసుకోనీకుండా చేస్తా ఉంది ప్రభుత్వం వార్డు సబల ద్వారా అర్హులను గుర్తించాలని వారికే ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని అలాగే సొంత స్థలం ఉన్న వారికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి ఇంత మటుకు కూడా అవి కూడా అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తా ఉంది వీటన్నిటి సమస్యల మీద రాబోవు కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలకు సిద్ధమవుతుందని పోతినేని సుదర్శన్ పిలుపునిచ్చారు. మహాసభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, సిపిఎం రాష్ట్ర నాయకులు ఏం సుబ్బారావు, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, వై విక్రమ్, బండి రమేష్, సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, తుమ్మ విష్ణు,బండారు రమేష్, ఎంఏ జబ్బర్, దొంగల తిరుపతిరావు, ఎస్ నవీన్ రెడ్డి, పిన్నింటి రమ్య, మెరుగు రమణ, ఎస్.కె వి ఏ మీరా,కొమ్ము శ్రీను, ఉరి డి సుదర్శన్ రెడ్డి, ఖమ్మం వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శిలు ఎస్కే నాగులమీర ,బోడపాట్ల సుదర్శన్, అర్బన్ కార్యదర్శి ఉపేందర్, ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు, ఎస్కే బషీర్, ప్రవీణ్, చింతల రమేష్, ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ హిమాం, శీలం వీరబాబు, బండారు వీరబాబు, తుషాకుల లింగయ్య, షేక్ సైదులు, బండారు యాకయ్య, ముదాం శ్రీనివాసరావు, జిల్లా ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు. ఇట్లు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ.షేక్ హిమామ్.

## బాలల దినోత్సవం అంగరంగ వైభవంగా జరుపుకున్న శ్రీ వికాస్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**


సదాశివపేట పట్టణంలోని శ్రీ వికాస్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా శ్రీ వికాస్ స్కూల్ వారి ఆధ్వర్యంలో ఆరూర్ గ్రామంలోని గ్రీన్ గార్డెన్ పార్క్ నందు ప్రిన్సిపాల్ జె.నవిత గారు మరియు పాఠశాల సిబ్బంది తో పాటు విద్యార్థిని విద్యార్థులు పండిత్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా స్కూల్ యాజమాన్యంతో పిల్లలంతా కలిసి బాలల దినోత్సవం పండుగను అంగరంగ వైభవంగా ఆట పాటలతో అల్లరి పిల్లలు అనే స్వభావంతో చాకచక్యంగా పిల్లలు ఆడుకోవడం ఈ బాలల దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ బాలల దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ జె.నవిత గారు మాట్లాడుతూ ఈ బాలల దినోత్సవం ఎందుకు జరుపుకుంటారంటే పండిత్ జవహర్లాల్ నెహ్రూ గారు పిల్లలను ఎంతో చాలా ఇష్టపడుతుంటారు ఆయనకు పిల్లలంటే మక్కువ ప్రేమ కాబట్టి ఈ బాలల దినోత్సవం ఆయన పుట్టినరోజు జరుపుకోవడం జరుగుతుంది నేటి పిల్లలే రేపటి భవిష్యత్తు అని అని వారు పిల్లలకు వివరించి జై హింద్ అని కార్యక్రమాన్ని ముగించడం జరిగింది



## నేటి నుంచి నవయతన శ్రీరామ యాగ మహోత్సవం

**సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-**

సంగారెడ్డి మండలం ఫసల్ వాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు నవయతన శ్రీరామ యాగ మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. ఫసల్వాదిలోని ఆశ్రమంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఒకే శిలలో శ్రీరాముని పది పరివారాలతో విగ్రహాన్ని తయారు చేసినట్లు చెప్పారు. ప్రపంచంలోనే మొదటిసారిగా నవయతన శ్రీరామ దేవాలయాన్ని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. మూడు రోజులపాటు జరిగే మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో విద్యాపీఠం సభ్యులు దారం సంజయ్ కుమార్ పాల్గొన్నారు.



## బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 14**




ఆసిఫాబాద్: కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలురు ) మరియు కళాశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. విద్యార్థులకు గురువులు చదువు యొక్క విలువ గురించి వివరించారు. బాలల హక్కులు, విద్య మరియు పిల్లల సంక్షేమం గురించి అవగాహన పెంచడానికి భారతదేశంలో బాలల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం నవంబర్ 14న భారతదేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజున జరుపుకుంటారు , అతను పిల్లలను ఇష్టపడేవాడు. ఈ రోజున, భారతదేశం అంతటా పిల్లల కోసం అనేక విద్యా మరియు ప్రేరణ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. భారతదేశంలోని కొన్ని పాఠశాలలు తమ విద్యార్థులకు బాలల దినోత్సవం రోజున సెలవు ఇస్తాయి, అయితే ప్రైవేట్ పాఠశాలలు వారి విద్యార్థుల కోసం ఒక ఉత్సవాన్ని నిర్వహిస్తాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యాదగిరి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్ మహేష్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం

### ఉమ్మడి జిల్లామాజీ ప్రణాళిక సభ్యుడు నగేష్ షెట్కార్

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్**

పేద ప్రజలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలుకు శ్రీకారం చుట్టిందని వాటిని ప్రజలు వినియోగించుకోవాలని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక మాజీ సభ్యుడు నగేష్ కుమార్ శేట్కార్ స్పష్టం చేశారు. గురువారం పెద్ద శంకరంపేట మండలం బూరుగుపల్లి తాండకు చెందిన ధాన్యానాయక్ కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 40వేలు రూపాయల చెక్కును లబ్ధిదారునికి అందజేశారు. పిసిసి సభ్యుడు కర్నె శ్రీనివాస్, ఓబీసీ నాయకుడు జనార్ధన్, సంగమేష్, నవీన్ తదితరులు ఉన్నారు.



## మంచి అలవాట్లే భవితకు పునాది

### మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 14 )**



బాల్యంలో అలవర్చుకున్న మంచి అలవాట్లు భవిష్యత్తును తీర్చిదిద్దుతాయని మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.బాలల దినోత్సవం సందర్భంగా బాలబాలికలకు శుభాకాంక్షలు తెలుపుతూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. బాలలను ఉత్తమ పౌరులు గా తీర్చిదిద్దాలంటే బాల్యం నుంచే మంచి అలవాట్లతో పాటు వినయం, విలువలతో కూడిన విద్యను అందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మంచి అలవాట్లు అలవడితేనే పెద్దయ్యాక మంచి లక్ష్యాలను సాధించగలుతారన్నారు. బాల్యమే జీవితానికి మూలమని, బాల్యంలో నేర్చుకున్న విలువలు జీవితాంతం మనతో ఉంటాయని ఆయన గుర్తు చేశారు. బాలలకు ఉత్తమ విద్యతోపాటు నైతిక విలువలు, సృజనాత్మకత, ఆలోచనా శక్తి, నైపుణ్యాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పిల్లల్లో పఠనాశక్తిని పెంపొందించాలన్నారు. అంతేకాకుండా ఆటపాటలపై కూడా ఆసక్తిని కూడా పెంచాలన్నారు. బాలబాలికలను సెల్ ఫోన్ల వాడకానికి దూరం చేయాల్సిన బాధ్యత పిల్లల తల్లిదండ్రులపై ఉందన్నారు. వాట్సాప్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లకు కాస్త దూరంగా ఉంచి పుస్తకాల పఠనం పై ఆసక్తి చూపే విధంగా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## సోసైటీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

### సోసైటీ డైరెక్టర్ నాయి కోటి శ్రీరాములు

**తెలుగు వెలుగు ప్రతినిధి టేక్మాల్ మండల్**

టేక్మాల్ రైతులు సోసైటీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని విక్రయించాలని సోసైటీ డైరెక్టర్ నాయి కోటి శ్రీరాములు పేర్కొన్నారు. గురువారం రోజు టేక్మాల్ మండలోని కాద్లూర్ సైసైటీ డైరెక్టర్ నాయి కోటి శ్రీరాములు ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని లక్ష్మి ఏఈఓ, శివ పిఎసిఎస్, సర్పంచ్ యాదయ్య, రైతుల సమక్షంలో లాంచనంగా ప్రారంభించారు. అనంతరం వరి ధాన్యాన్ని తూకం చేసి కొనుగోళ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తున్నందున కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం కూడా విక్రయించాలని అన్నారు. అధికారులు వరి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని కోరారు. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందనే లక్ష్యంతో చర్యలు తీసుకుంటూ వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వాలు కొనుగోలు చేస్తుండగా, రైతులకు అవసరమైన చోట ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.500 ల బోనస్ వర్తించే విధంగా చూడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి ఏఈఓ, శివ పిఎసిఎస్, సర్పంచ్ యాదయ్య, కాద్లూ ర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయి కోటి లక్ష్మీనారాయణ.గంగి రాజేందర్, బక్క సిద్దు, దుర్గా గౌడ్, రైతు సంఘం అధ్యక్షులు యాదయ్య, నాయి కోటి శ్యామయ్య, టేక్మాల్ అంజయ్య, మాజీ వార్డ్ మెంబర్, శ్రీనివాస్, విశ్వేశ్వర్ చారి, శ్రీనివాస్ గౌడ్, సిహెచ్ మల్లేశం, నర్సింలు, ఎల్లప్ప, పోచ భాగయ్య, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.




## నిజాంపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ గుడి అమ్మవారిని దర్శించుకున్న

### సంగారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు చింత ప్రభాకర్

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశిపేట )**

సదాశివపేట మండలంలో నిజాంపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి పోచమ్మ గుడిని సందర్శించి దర్శించుకున్న సంగారెడ్డి శాసనసభ్యులు గౌరవ శ్రీ చింతా ప్రభాకర్ గారు గ్రామ ప్రజలంతా ఐకమత్యంగా ఉండి దేవాలయాలను పునర్నిమించుకోవడం భక్తులకు ఆధ్యాత్మిక చింతన కలుగజేస్తుందన్నారు ఆలయ నిర్వహకులు శాసనసభ్యులు గారిని శాలువాతో ఘనంగా సత్కరించారు ఇట్టి పోచమ్మ గుడి నిర్మించినందుకు గ్రామ ప్రజలందరినీ అలాగే అలయ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపిటిసి మాధవరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోల్ల ఆంజనేయులు మాజీ సర్పంచులు కరుణాకర్ లక్ష్మారెడ్డి సొసైటీ డైరెక్టర్ విట్టల్రెడ్డి మండల నాయకులు కుమ్మరి నర్సింహులు చిక్కుల మల్లేశం తదితరు నాయకులు పాల్గొన్నారు



## నేటి నుండి 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు ప్రారంభం

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

జిల్లా గ్రంథాలయ సంస్థ, సంగారెడ్డి అధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం యందు 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు ప్రారంభమయ్యాయి, ఈ కార్యక్రమంను గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు జి.అంజయ్య , గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి వసుంధర , విశిష్ట అతిథి మాణయ్య , రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ గారితో పాటు పాఠశాల విద్యార్థులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం జవహర్ లాల్ నేహ్రు, రంగనాథన్, మరియు సరస్వతి చిత్రాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు ఒక్కొక్కరుగా ప్రసంగించారు, అనంతరం సంస్థ అధ్యక్షులు మాట్లాడుతూ గురువారం యావత్ భారతదేశంలో బాలల దినోత్సవంను ఘనంగా జరుపుకొంటున్నారు అని నాడు చదువుకొనుటకు పరిమిత స్థాయిలో పత్రికలు, పుస్తకాలు అందుబాటులో ఉండేవి, నేడు భారతదేశం అన్ని రంగాల్లో ముందుకుపోతున్న వేళ విద్యను అందిపుచ్చుకోవాలని, భావితరాలను మంచి ఉన్నతంగా నిర్మించుకోవాలని తెలిపారు, నారాయణఖేడ్ గ్రంథాలయం మరియు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చదువుకుని ఏంతో మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని ప్రశంషించారు మున్ముందు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. కార్యదర్శి మాట్లాడుతూ గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయి, బాల్యం నుండే పుస్తక పఠనం అలవర్చుకోవాలని జ్ఞాన సముపార్జన చేసుకోవాలి, మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని తెలిపారు, గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రోజు వారి కార్యక్రమాలు ఉంటాయి అని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ గ్రంథపాలకులు ఆర్.శ్రీనివాస్, సిబ్బంది పాల్గోన్నారు.



## విద్యార్థులు అందరూ బ్యాంకుల పట్ల,సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి..

### సదాశివపేట ఎస్బిఐ మేనేజర్ నాగేందర్

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి -సదాశివపేట)**

సదాశివపేట మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పునరస్కరించుకొని పైలా ఉడాన్ కార్యక్రమంలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులు అందరికీ గొడుగులు మరియు ఉచిత ఎస్బిఐ అకౌంట్లు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సదాశివపేట మండలంలో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ నాగేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సమాజానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్తులు అందరూ కూడా బ్యాంకు పట్ల అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలని చెప్పారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీలు చెప్పమంటే చెప్పకూడదని తెలపడం జరిగింది. విద్యార్థి దశ నుంచి పొదుపును అలవాటు చేసుకుని మీ యొక్క బ్యాంక్ అకౌంట్ లో డబ్బులు జమ చేసుకోవాలని కోరారు. ఇందుకోసమే మీ అందరికీ కూడా జీరో అకౌంట్ లో ఇవ్వడం జరిగిందని అన్నారు మరియు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సదాశివపేట మండల ఎంఈఓ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ కూడా ఉచిత అకౌంట్ ఓపెన్ చేయడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఉచిత అకౌంట్లు మరియు విద్యార్థులందరికీ గొడుగులు అందజేసిన ఎస్బిఐ మేనేజర్ గారిని మరియు వారి బృందానికి పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కమిటీ చైర్మన్ అమృతమ్మ, బీడీఎం విన్సెంట్,సదాశివపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బింబాదర్ చారి,వెంకటేశం,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.





# బాలల దినోత్సవం లో బాగంగా న్యాయ అవగాహనా సదస్సు

,( సంగారెడ్డి జిల్లా , తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి,)

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు %ఖ+దీ‌ఎ% కొండాపూర్ మరియు సదాశివపేట నందు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారి ఆధ్వర్యంలో బాలల దినోత్సవం లో బాగంగా న్యాయ అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగింది. న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు మట్లాడుతూ బాలల దినోత్సవం అనేది కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, పిల్లలు కలిగి ఉన్న ప్రత్యేక లక్షణాలైన ధైర్యం, ఉత్సుకత మరియు ఆవిష్కరణలను ప్రతిబింబించే అవకాశం కూడా. ఈ లక్షణాలు యువత నేర్చుకోవడానికి, ఎదగడానికి మరియు మెరుగైన సమాజాన్ని ఊహించుకోవడానికి ఎలా సహాయపడతాయో ,పిల్లలను కొన్ని లక్షణాలకు విలువైనదిగా మరియు వారు పెరిగేకొద్దీ వాటిని అభివృద్ధి చేయమనిప్రోత్సహిస్తుంది.భారతదేశంలో బాలల దినోత్సవం పిల్లల అమాయకత్వం మరియు సామర్థ్యాన్ని రక్షించడం మరియు పెంపొందించవలసిన అవసరాన్ని గుర్తు చేస్తుంది. ఇది వారికి సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన బాల్యాన్ని అందించడం, విద్య, పోషకాహారం మరియు సురక్షితమైన వాతావరణాన్ని అందించడం యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా చేస్తుంది. ఈ వేడుక బాలల హక్కులు మరియు పేదరికం, విద్యకు అందుబాటులో లేకపోవడం, ఆరోగ్య సంరక్షణ మరియు బాల కార్మికులు వంటి ప్రపంచవ్యాప్తంగా వారు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి అవగాహన కల్పించడం మరియు వాటిని నిర్మూలించటం లక్ష్యంగా పెట్టుకుంది.విద్యతో పాటు, బాలల దినోత్సవం పిల్లల జీవితంలో ఆట మరియు వినోద కార్యక్రమాల ప్రాముఖ్యతను కూడా నొక్కి చెబుతుంది. పిల్లల అభివృద్ధి, సృజనాత్మకత, సామాజిక నైపుణ్యాలు మరియు శారీరక శ్రేయస్సును పెంపొందించడానికి ఆట



చాలా ముఖ్యమైనది. సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటలు మరియు ఇతర వినోద కార్యక్రమాలు పిల్లలు తమ భావాలను వ్యక్తీకరించడానికి మరియు వారి బాల్యాన్ని ఆనందించడానికి వీలు కల్పిస్తాయి. బాలల దినోత్సవం పిల్లల ప్రత్యేక లక్షణాలు, సామర్థ్యాలు మరియు ప్రతిభను జరుపుకోవడానికి మరియు అభినందించడానికి అవకాశాన్ని అందిస్తుంది. టాలెంట్ షోలు, ఆర్ట్ ఎగ్జిబిషన్‌లు మరియు ఇతర వేదికలు పిల్లలు వారి నైపుణ్యాలను ప్రదర్శించడానికి, వారి ఆత్మగౌరవాన్ని పెంచడానికి మరియు వారి ఆసక్తులను కొనసాగించడానికి వారిని ప్రోత్సహించడానికి సృష్టించబడతాయి. డిజిటల్ యుగంలో, సైబర్ బెదిరింపు, ఆన్‌లైన్ భద్రత మరియు బాధ్యతాయుతమైన సాంకేతికత వినియోగం గురించి అవగాహన పెంచడానికి ఆన్‌లైన్ ప్రచారాలు మరియు కార్యక్రమాలను చేర్చడానికి బాలల దినోత్సవం విస్తరించింది. బాలల దినోత్సవ సందర్భంగా మా జిల్లా న్యాయ సేవ్షాధికార సంస్థ పిల్లలకు ,వయోవృద్ధులు మరియూ పేద ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందజేస్తున్నామని , ఎవరికైనా న్యాయ సహాయం కావాల్సినచో మా సంస్థ ని సంప్రదించండి.

# పిల్లలకు బాల్యం చాలా విలువైనది

సహారా ప్రైమరీ రిహబిలేషన్ సెంటర్ లో సేవలు భేష్. బాలల దినోత్సవ వేడుకలలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

పిల్లలకు బాల్యం చాలా విలువైనదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు స్థానిక సంగారెడ్డి పట్టణంలో సహారా ప్రైమరీ రిహాబిలిటేషన్ సెంటర్లో బాలల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు . పిల్లలకి పువ్వులు, పుస్తకాలు, చాక్లెట్లు, అందిస్తూ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ "పిల్లల సంతోషమే మన అభివృద్ధికి కీలక చిహ్నం, అందుకే వారి బాల్యాన్ని పరిరక్షించాలనే కర్తవ్యాన్ని మనందరం నెరవేర్చాలి," అని సూచించారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ పిల్లలకి అందుతున్న సేవల్లో తమ వంతు బాధ్యతగా పాలు పంచుకోవాలని, చిన్నారులు సంతోషంగా పెరుగుతారు అంటే సమాజం సంతోషంగా ఉంటుంది కలెక్టర్ తెలిపారు. పిల్లలకు బాల్యం చాలా విలువైనదని అన్నారు. ఈ రిహాబిలిటేషన్ సెంటర్లో 30 మంది దివ్యాంగ పిల్లలకు రకరకాల సేవలందించడం మానవత్వానికి నిదర్శనం అన్నారు. ఈ సెంటర్లో దాదాపు




# పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పర్యటనను విజయవంతం చేయాలి..

ఘనంగా స్వాగతం పలుకుదాం..

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 14)

ఈనెల 16వ తేదీ శనివారం రోజున పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ మొట్టమొదటిసారిగా కరీంనగర్ జిల్లా పర్యటనకు వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఈ పర్యటనకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. శనివారం ఉదయం 11 గంటలకు కరీంనగర్ లో ఇందిరా భవన్ లో జరగనున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి పిసిసి అధ్యక్షుడు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు...బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ కరీంనగర్ జిల్లాకు మొట్టమొదటిసారి వస్తున్నందున నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా స్వాగతం పలుకుతామని పేర్కొన్నారు. కరీంనగర్ ముఖ ద్వారామైన శనిగరం నుండి పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతామని, పెద్ద ర్యాలీతో ఇందిరా భవన్ కు చేరుకుంటామని తెలిపారు. ఇందిరా భవన్ లో జరిగే సమావేశంలో కుల గణన కుటుంబ సమగ్ర సర్వే, రాబోయే స్థానిక సంస్థల్లో పార్టీ తరఫున తీసుకోవాల్సిన చర్యలపై దేశానిర్దేశం, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యూహరచనపై సమగ్రంగా చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. దీంతోపాటు రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా చేపట్టాల్సిన పకడ్బందీ చర్యలపై పిసిసి అధ్యక్షుడు దేశానిర్దేశం చేస్తారని పేర్కొన్నారు. అలాగే ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు ఎప్పటికప్పుడు తిప్పి కొట్టేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని చెప్పారు. ఈ



సమావేశానికి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో నెహ్రూ జన్మదినమైన బాలల దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు రకరకాల వేషధారణలు ధరించి పాఠశాలకు హాజరయ్యారు. పాఠశాలలో నెహ్రూ చిత్రపటాన్ని అందంగా అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. విధ్యార్థులు ఉపన్యాస పోటీల్లో పాల్గొని నెహ్రూ గొప్పదనాన్ని కొనియాడారు.అనంతరం విధ్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రావణి.. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..







# అన్నపురెడ్డిపల్లి శివాలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా

గంగా హారతి కార్యక్రమానికి ఏర్పాట్లు ...

అన్నపురెడ్డిపల్లి: నవంబర్ 14 (తెలుగు వెలుగు ప్రతినిధి)

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో రేపు అనగా శుక్రవారం పౌర్ణమి పురస్కరించుకొని ఆలయంలో ఉదయం తెల్లవారుజామున మూడు గంటల నుండి అభిషేకములు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు మరియు సాయంకాలం ఐదు గంటలకు జ్యోతిర్లింగార్చన, 6 గంటలకు జ్వాల తోరణం, ఏడు గంటలకు కోనేటిలో గంగా హారతి కార్యక్రమం వైభవంగా ఆలయంలో నిర్వహించబడుతుంది. ఇట్టి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు కూడా తమ తమ ఇంటి నుంచి ఒక దీపాన్ని తీసుకొని వచ్చినట్లయితే కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారికి బ్రమరాంబ మల్లికార్జున స్వామి వాళ్లకు ఇరువురికి కూడా ఏకకాలంలో గంగా హారతి ఇచ్చే కార్యక్రమం ఒక్క అన్నపురెడ్డిపల్లి లోనే చూసే వైభవం మనకు కలుగుతుంది. ఇట్టి దీపాలు వెలిగించిన కుటుంబీకులకు వంశం వంశాభివృద్ధి గోత్రం గోత్రాభివృద్ధి మనోవాంఛ సంకల్పాలన్నీ కూడా నెరవేరుతాయని పురాణాలు చెబుతున్నవి. కావున గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క భక్తులు కూడా స్వామివారి ఆలయంలో జరుపబడే జ్వాలాతోరణం ఇట్టి జ్వాలాతోరణం లో ఎవరైతే పాల్గొంటారు అటువంటి వారికి నరక బాధల నుండి విముక్తి కలిగి స్వర్గ ప్రాప్తి కలుగుతుందని స్వామి వారు మనకు కార్తీక పురాణం తెలియపరుస్తూ ఉంటుంది. కావున భక్తులందరూ కూడా ఇట్టి ప్రియా కార్యక్రమాలలో పాల్గొని హరిహరాదుల సేవ చేసుకునే అదృష్టంలో మనకు అదృష్టం కలుగుతుంది. కాబట్టి భక్తులందరూ ఇట్టి కార్యక్రమానికి అన్ని ప్రాంతాల నుండి ఇక్కడికి విచ్చేసి కార్తీకదీపం వెలిగించుకొని కార్తీక పౌర్ణమి వేడుకలను ఇక్కడ నిర్వహించుకుంటూ ఉంటారు. .



# జిల్లాస్థాయి వైజ్ఞానిక సదస్సు విజయవంతం కోసం ఉపాధ్యాయులు విశేషంగా కృషి చేయాలి ఎమ్మెల్యే జారె....

అన్నపురెడ్డిపల్లి: నవంబర్ 14 (తెలుగు వెలుగు ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాస్థాయిలో అన్ని మండలాల విద్యార్థుల కోసం అన్నపురెడ్డిపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఈనెల 18 నుంచి మూడు రోజులపాటు నిర్వహించే వైజ్ఞానిక సదస్సుపై పూర్తి అవగాహన కోసం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ చలపతి రాజు ఆధ్వర్యంలో అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి చంద్రుగొండ ,అన్నపురెడ్డిపల్లి మండలాల ఎంఈఓల అధ్యక్షతన ఐదు మండలాల ప్రధానోపాధ్యాయులు సైన్స్ టీచర్లకు సమావేశం నిర్వహించి సదస్సు విధివిధానాల గురించి జిల్లా సైన్స్ అధికారి చలపతి రాజు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ వైజ్ఞానిక సదస్సు విజయవంతం చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని ఉపాధ్యాయులకు విద్యార్థులకు సదస్సు పూర్తయ్యే వరకు అసౌకర్యం కలగకుండా చక్కని వసతులు కల్పించే బాధ్యత నేను తీసుకుంటానని మూడు రోజులపాటు ప్రతిక్షణం మీకు అందుబాటులో ఉంటానని ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే తనకు తెలియజేయాలన్నారు.



# హైదరాబాద్ లో తన ప్రతిభను చాటున్న చిరంజీవి " అభి"

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా హైదరాబాద్ ఫిలిం నగర్ లోగల ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారి డా. డి రామానాయుడు కల్యాణ మండపంలో ఈ రోజు చిరంజీవి " సి హెచ్ అభి" కూచిపూడి నృత్యం లో తన అపురూప కళా ప్రతిభను చాటుకుంది ..రాజమండ్రి లో శివ సాయి కూచిపూడి నృత్య కాళాక్షేత్రం నిర్వాహకులు శ్రీమతి తణుకు సాయి మాధవి వారి ఆధ్వర్యంలో అనేకమంది చిరంజీవు లకు శిక్షణ నిస్తు రాజమండ్రి ప్రతిష్ట ను ఖండాన్తరాలకు వ్యాపింప చేస్తున్న నృత్య కళా పితామహి "సాయి మాధవి" వారికి కూచిపూడి కళామ తల్లి అభిమానుల తరుపున , ప్రసిద్ధి సాహితి నగరం రాజమండ్రి ప్రజల తరుపున ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నాము ..చిరంజీవి "అభి" తో పాటుగా వారి ప్రతిభను కనపరచిన తోటి బాలిక నృత్య కారులను పలువురు అభినందనలతో ముంచేత్తారు . శివ సాయి కూచిపూడి నృత్య కళా క్షేత్రం చిన్నారులైన జోషికా సింగ్, దాన్యశ్రీ , శాన్విశ్రీ, లేఖన, సహస్ర , ఎషిత లకు మంచి భవిష్యత్ వుంటుందని పెద్దలు ఆశీర్వదించారు.సాహితీ నగరం అయిన రాజమండ్రి ప్రస్థానాన్ని అనేక ప్రాంతాలకు వ్యాపింప చేస్తున్న శివ సాయి కూచిపూడి నృత్య కళా క్షేత్రం వారికి రాజమహేంద్రి యూత్ సర్కిల్ తరుపున హృదయ పూర్వక అభినందనలు తెలియచేస్తున్నాము ..



# మృతి చెందిన బాధిత కుటుంబానికి ఆర్ధిక సాయం అందజేత

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

మెదక్ జిల్లా తెలుగు వెలుగుశివ్వంపేట ప్రతినిధి

శివ్వంపేట పోతుల బొగుడ గ్రామంలో నిరుడి నర్సమ్మ మృతి చెందిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న శివ్వంపేట తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా బాధిత కుటుంబానికి పరామర్శించి వారి కుటుంబానికి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో అల్లె నర్సింలు ,పందుల వెంకటేష్ , బాయికాడి నెల్లూరు ,బాయికాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆడపడుచు వివాహానికి పుస్తే,మట్టెలు అందచేసిన

రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు రామిరెడ్డి ,రఘువీర రెడ్డి సహకారంతో

మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి

శివ్వంపేట మండల కేంద్రంలో నారాయణ గారి స్వామి పోచమ్మ కూతురు అర్చన కి పుస్తే,మట్టెలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండలం ఉపాధ్యక్షులు నారాయణ గారి వినోద్ కుమార్, శివ్వంపేట పేట బూత్ అధ్యక్షులు ప్రభుబిజెపి నాయకులు శ్రీ పాల్, క్రిష్ట, మల్లెష్ తదితరులు పాల్గొన్నారు.



# కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఘనంగా సహకార సంఘం వారోత్సవాలు

తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 14

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో అఖిలభారత సహకార వారోత్సవాల సందర్భంగా ఆసిఫాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలోవేడుకలు ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు అలీబిన్ హమ్మద్ పథకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన, మెరుగైన ప్రపంచ నిర్మాణంలో సహకార సంఘాలపాత్ర కీలకమన్నారు. రైతుల ఆర్థిక అభివృద్ధికి సహకార సంఘం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సురేష్, సంస్థ డైరెక్టర్లు బ్రాంచ్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలు పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలి.

**జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.**

**ధాన్యం తడిసిపోకుండా టార్పాలిలో కప్పాలి. రైతుల అవసరమైన జాగ్రత్త చర్యలు చేపట్టాలి. అధికారులు రైతులను అప్రమత్తం చేయాలి.**

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

సంగారెడ్డి జిల్లాలో వాతావరణ శాఖ వర్ష సూచన నేపథ్యంలో, శుక్రవారం (15.11.2024) వర్షం పడే అవకాశం ఉందని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని కుప్పలుగా మార్చి వాటిని కవర్లతో కప్పి రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. వర్షం ధాన్యానికి తడిసిపోకుండా, పంట నష్టానికి గురికాకుండా ఉండేందుకు వీలైనన్ని టార్పాలిన్ కవర్లు వినియోగించి వాటిని సంరక్షించాలని సూచించారు. వర్షం పడే సమయంలో ఉరుములు, మెరుపులు ఏర్పడే అవకాశం ఉన్నందున, రైతులు ధాన్య రాశుల వద్ద ఎక్కువసేపు ఉండకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉండటంతో, రైతులు ధాన్యం రాశుల దగ్గర ఉండకూడదని సూచించారు. ఉరుములు, మెరుపులు వర్షం సమయంలో సంభవించే ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైనప్పుడు క్రమబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. రైతులు ధాన్యం కుప్పల వద్ద తగినంత ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించి కప్పడం ద్వారా ధాన్యానికి తడి పడకుండా రక్షణ ఏర్పాట్లు చేయవలసి ఉంది. వర్షం సమయంలో తడి రాకుండా ధాన్యాన్ని కప్పి ఉంచడం ద్వారా ధాన్య నాణ్యతను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ మేరకు కొనుగోలు కేంద్రాలలో రైతులు కావలసిన సహాయం పొందేందుకు సంబంధిత అధికారులతో సంప్రదించవచ్చనితెలిపారు . రైతులు పంటలను వర్షం ముప్పు నుంచి కాపాడే విధంగా అన్ని చర్యలను చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు . వర్ష సూచన నేపథ్యంలో జిల్లా వ్యవసాయ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది రైతులకు సరైన సూచనలు అందించాలని, ధాన్యం రక్షణకు అవసరమైన సహకారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పంటలకు తడిసిపోకుండా రక్షణ ఏర్పాట్లను సమయానుకూలంగా





చేయడం ద్వారా రైతులకు సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించారు .

# ఆహారపు అలవాట్లను నియంత్రించుకోవాలి

**... విద్యతోనే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారు**

**...మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు**

తెలుగు వెలుగు .ప్రతినిధి. రాయికల్ .నవంబర్ 14.

ఆహారపు అలవాట్ల నియంత్రంతోనే మధుమేహాన్ని నియంత్రించవచ్చు మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. గురువారం ప్రపంచ మధుమేహ దినోత్సవ సందర్భంగా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రణుతి జూనియర్ కళాశాలలో మధుమేహ(షుగర్) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కష్టపడి చదివిన ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో మధుమేహం యొక్క ప్రాబల్యం 11.4% గా ఉందని, దాదాపు 10.1 కోట్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారని యుక్త వయసు ఉన్న వారిలో ఎక్కువగా ప్రభావ చూపుతోందన్నారు. షుగర్ వ్యాధి ఉన్నవాళ్లు జీవనశైలిలో మార్పులు చేయాలని జాగింగ్, ఆటల ఆడటం, కార్డియాక్ వర్కౌట్‌ల వంటి మితమైన తీవ్రతతో కూడిన వ్యాయామం,కొవ్వు పదార్థాలను తగ్గించేటప్పుడు ప్రోటీన్,ఫైబర్ కంటెంట్‌ను పెంచడం వంటి ఆహార మార్పులు చేసుకోవాలన్నారు.బరువును 5-10% తగ్గిస్తాయని అన్నారు.సరైన నిద్ర 7-9 గంటలు తీసుకొని ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తూ ధూమపానానికి దూరంగా ఉండాలన్నారు.అనంతరం విద్యార్థులకు పెన్నులను బహుకరించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,లయన్స్ క్లబ్ మాజీ డిసీలు మ్యాకల రమేష్,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,లయన్స్ క్లబ్ సభ్యులు బొమ్మ కంటి నవీన్, కొత్తపెల్లి రంజిత్,గంట్యాల ప్రవీణ్,సుదవేణి మురళి,పారి పెల్లి శివ ప్రసాద్, ప్రతి కళాశాల ప్రిన్సిపాల్ బందెల తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్ విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి.

**డిఐఈఓ డా.కె.వెంకటేశ్వర్లు**

కొడిమ్యాల:నవంబర్14(తెలుగు వెలుగు).

కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ మాడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో జిల్లా డిఐఈఓ వెంకటేశ్వర్లు గురువారం ఆకస్మికంగా తరగతులను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల హాజరు శాతాన్ని మెరుగుపరచాలని అధ్యాపకులతో సూచించారు.అనంతరం అధ్యాపకులు ఉపాధ్యాయులు డి ఐఈఓ వెంకటేశ్వర్లను శాలువా తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.లావణ్య ఉపాధ్యాయులు ప్రణీత,తబస్సుమ్,భాగ్య లక్ష్మి,పద్మప్రియ, ప్రమోద లు పాల్గొన్నారు.




# ప్రమాదవ శాత్తు ఇంటికి నిప్పు.

**నిప్పంటుకొని ఆర్థిక నష్టం వాటిల్లడంతో ఆ ఇంట్లో రోధనలు.**

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 14 )

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఇల్లందకుంట (అపర భద్రాద్రి) మండలంలోని టేకుర్తి గ్రామానికి చెందిన కోడెం కోమల భర్త కోడెం సమ్మయ్య వయస్సు (50సంవత్సరములు) ఇంటికి ప్రమాదవశాత్తు నిప్పంటుకోవడంతో కుటుంబ సభ్యులందరూ రోదనలో మునిగిపోయారు. తాళం వేసిన ఇంటికి అకస్మాత్తుగా నిప్పు అంటు కోవడంతో పొగలు రావడం మూలంగా ఇంటి పక్క ఉన్నవారు తక్షణమే స్పందించి అప్రమత్తమయ్యారు. ఇంటిలోని బీరువాకు నిప్పు అంటుకోవడంతో బీరువాలోని బంగారు ఆభరణాలు (విలువ లక్ష యాభై వేలు), కరెన్సీ 50,000 ఇతర సామాగ్రి మొత్తం మూడు లక్షల మేరకు నష్టం జరిగినట్లు సమాచారం.విషయం తెలిసిన వెంటనే పని ప్రదేశాలలో ఉన్న కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి పోలీస్ (డయల్ 100) శాఖకు, ఫైర్ స్టేషన్ కు, విద్యుత్ శాఖ సిబ్బందికి, గ్రామపంచాయతీ కార్యదర్శి కి వివరాలతో కూడిన సంఘటన సమాచారం అందజేశారు. జరిగిన నష్టం పై కుటుంబ సభ్యులు తమ రోధనలను ప్రభుత్వానికి విన్నవించుకున్నారు.





# హై కోర్టు లో పూల్లూరి స్వప్న కేసు గెలుపు

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 14 )

కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలకవర్గాన్ని ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది.జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్ గా పుల్లూరి స్వప్న,తో పాటు పాలకవర్గ డైరెక్టర్లను నియమించింది. ఈ విషయాన్ని కొందరు హైకోర్టులో పూల్లురి స్వప్న పై తప్పుడు దృవీకరణ పత్రాలతో హైకోర్టులో పిటిషన్ వేశారు.పూల్లూరి స్వప్న బీసీ మహిళ అని కొందరు తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై స్పందించిన హైకోర్టు ప్రభుత్వాన్ని వివరణ కోరారు. తక్షణమే స్పందించిన ప్రభుత్వం మార్కెట్ శాఖ అధికారులను పూర్తి ఆధారాలతో హైకోర్టుకు సమర్పించాలని కోరారు.పుల్లూరి స్వప్న పాఠశాలలో చదివిన సర్టిఫికెట్స్ తో పాటు రెవెన్యూ,అధికారుల ఇచ్చిన ధ్రువీకరణ, పత్రాలు, అలాగే వావిలాలలో మాదిగ రిజర్వేషన్ లో యం.పి.టీ. సి.గా గెలిచిన ఎలక్షన్ అధికారులు ఇచ్చినటువంటి ధ్రువీకరణ పత్రాలు, వ్యవసాయ శాఖ,పట్టా పాస్ బుక్కుల తో పాటు వివిధ రకాల ఒరిజినల్ పత్రాలను హైకోర్టులో అందజేశారు..అందులో ఉన్న పత్రాలను పరిశీలించిన జడ్జి, పుల్లూరి స్వప్న బీసీ మహిళ కాదని , మాదిగ కులస్తురాలుగా ధ్రువీకరణ పత్రాలు ఉండడంతో హైకోర్టు స్వప్నకు అనుకూలంగా కేసును తీర్పునిచ్చారు.తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో వేసిన కేసును హైకోర్టు కొట్టివేసింది....విషయం మీకు తెలియజేయుటకు సంతోషపడుతున్నాం.జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్పుల్లూరి స్వప్న సదానందం



# మోడల్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

**తల్లి దండ్రులు ముందు విద్యార్థుల ప్రతిబా ప్రదర్శనలు**

**ఉపాధ్యాయులను అభినందించిన పేరెంట్స్**

కొడిమ్యాల:నవంబర్14(తెలుగు వెలుగు).

కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో నవంబర్ 14న బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.అలాగే తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశం విద్యార్థులు తల్లిదండ్రుల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి లావణ్య తల్లిదండ్రులను సాధారణంగా ఆహ్వానించారు.విద్యార్థుల చదువుల పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలసి పరస్పర సహకారంతో విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని సాధిద్దామని పేర్కొన్నారు.6వ తరగతి విద్యార్థులు క్లాసికల్ డ్యాన్స్,7,8,9వ తరగతి విద్యార్థులు నాయనమ్మ, శిబి చక్రవర్తి త్యాగనిరతి, వృక్ష రక్షణ నాటకాలు ప్రదర్శించారు. 6 - 9 తరగతుల విద్యార్థిలు బ్యూటి అండ్ వెల్నెస్,అగ్రికల్చర్ లో భాగంగా సౌందర్య ఆరోగ్య మరియు ఆవరణ సమతుల్యత అవగాహన పై నాటక ప్రదర్శన నిర్వహించారు.విద్యార్థుల చదువు ప్రగతి పట్ల తల్లిదండ్రులు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.బాలలదినోత్సవం సందర్భంగా విద్యార్థుల ప్రతిభ ప్రదర్శనలు తల్లిదండ్రులను అధికంగా ఆకర్శించాయని తల్లిదండ్రులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఒకేషనల్ ఇన్టర్న్ షిప్ చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ లు ప్రిన్సిపాల్ విద్యార్థులకు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి లావణ్య,ఉపాధ్యాయులు ప్రణీత, రాజేశం,ఐ.సత్యానందం, అంజలి,సౌజన్య,అలేఖ్య,అరుణ, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.










# హుజురాబాద్ ఎలుగుబంటి దాడిలో మహిళకు తీవ్ర గాయాలు..!

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 14)

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణం కాట్రపల్లి గ్రామంలో ఎలుగుబంటి దాడిలో ఓ మహిళ తలకు చేతులకి తీవ్రంగా గాయాలయ్యాయి...గురువారం గ్రామానికి చెందిన గంగాధరి వనమ్మ అనే మహిళ తన పొలంలో పనులు చేస్తుండగా ఎలుగుబంటి ఒకసారిగా ఆమెపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది.. చుట్టుపక్కల ఉన్నవారు గుర్తించి వెంటనే మహిళను హాస్పిటలకు తరలించారు. గ్రామస్తులు అడవి శాఖ అధికారులకు సమాచారం అందించగా వారు వెంటనే సంఘటన జరిగిన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు....గ్రామస్తులు ఎలుగుబంటి ఎప్పుడు వచ్చి ఎవరిపై దాడి చేస్తుందోనని భయాందోళనలకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





# ఘనంగా బాలల దినోత్సవం

జహీరాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిగ్వాల్‌లో గురువారం బాలల దినోత్సవం 2024ను మండల విద్యాశాఖాధికారి మహమ్మద్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు మరియు విద్యార్థులకు ఆటలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాలలో వాతావరణం లాంటి పండుగ అని ఆయన ప్రసంగించారు. జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశానికి మొదటి ప్రధానమంత్రి అని మరియు బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్యం కోసం దేశానికి జరిగిన పోరాటంలో కీలక పాత్ర పోషించారని ఆయన అన్నారు.ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో నవంబర్ 14, 1889న జన్మించిన నెహ్రూ విద్య యొక్క ప్రాముఖ్యతను విశ్వసించారు మరియు భారతదేశంలో అనేక విద్యాసంస్థలను స్థాపించడంలో కీలకపాత్ర పోషించారు.అతను పిల్లలను ఇష్టపడేవాడు మరియు వారిచే "చాచా నెహ్రూ" అని ప్రేమగా పిలిచేవారు. విద్యను మెరుగుపరచడానికి మరియు దేశవ్యాప్తంగా ఉన్న పిల్లల జీవితాలను ఉద్ధరించడానికి ఆయన చేసిన ప్రయత్నాలలో యువ తరం పట్ల ఆయనకున్న గాఢమైన ఆప్యాయత ప్రతిబింబిస్తుంది.పిల్లలే దేశ భవిష్యత్తు అని నెహ్రూ విశ్వసించారు మరియు వారి శ్రేయస్సు మరియు అభివృద్ధికి ఉద్దేశించిన కార్యక్రమాలకు ఎక్కువ సమయం కేటాయించారు. అందుకే ఆయన జన్మదినమైన నవంబర్ 14ని భారతదేశంలో బాలల దినోత్సవంగా జరుపుకుంటారు, ఆయన వారసత్వాన్ని మరియు పిల్లల పట్ల ప్రేమను గౌరవిస్తారు.



తెలుగు-వెలుగు

15 శుక్రవారం నవంబర్ 2024

### సర్వేలో ఎలాంటి తప్పులు జరుగకుండా

# తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

సంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్ పేటలో గురువారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాల నమోదును, ధాన్యం సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సమగ్ర కుటుంబ సర్వే ఫారములు క్షుణ్ణంగా నింపే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ఫారములను తప్పు లేకుండా నమోదు చేయాలని అన్నారు. సర్వే లక్ష్యాలు నెరవేర్చే బాధ్యత ఎన్యుమరేటర్ల దేనని, చెప్పారు. సమగ్ర కుటుంబ సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ముందుకు వెళ్ళాల్సిన బాధ్యత ఉందన్నారు.ఎన్యూమరేటర్లు సర్వేలో క్వాలిటీ తో పాటు క్వాంటీటి ని కూడా ఫోకస్ చేసుకుంటూ ఇంకా జరుగబోయే రోజులో కూడా ఎలాంటి అవకతవకలు జరుగకుండాచూసుకోవాలన్నారు.సర్వేకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని బ్లాక్ లలో ఎన్యూమరేటర్లు ద్వారా సర్వే ప్రక్రియ కొనసాగించాలన్నారు. ప్రజలు సరైన సమాచారాన్ని ఇచ్చి సర్వే సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.రైతు నుండి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సదుపాయాలు, ధాన్యం విక్రయ కేంద్రాల్లో రైతుల సమస్యలు తెలుసుకొని, వాటికి తగిన పరిష్కారాలు చూపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ధాన్యం విక్రయాల్లో నాణ్యత పాటించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తేమశాతాన్ని పరిశీలించారు.రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు విక్రయాలు చేయొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దేవదాస్, ఎంపీడీఓ సురేందర్ రెడ్డి, ఏ ఇ ఓ లు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీ మహిళా సభ్యురాలు లొంగుబాటు.

**( తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 14 )**



నిషేధిత సి.పి.ఐ మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు, దండకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ, సౌత్ సబ్ జోనల్ బ్యూరోగా పనిచేస్తున్న కొడి మంజుల (46) అలియాస్ నిర్మల వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ ఎదుట గురువారం లొంగిపోయారు.ఈ లొంగుబాటుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలు వెల్లడిస్తూ వరంగల్ జిల్లా, ఖానాపూర్ మండలం, బుధరావుపేట గ్రామానికి చెందిన కొడి మంజుల అలియాస్ నిర్మల తన తండ్రి అప్పటి పీపుల్స్‌వార్ దళానికి సానుభూతిపరుడిగా పనిచేయడంతో పాటు, అన్నయ్య కొడి కుమార స్వామి ఆలియస్ ఆనంద్, దగ్గరి బంధువు కొడి వెంకన్న అలియాస్ గొపన్న నర్సంపేట దళ కమాండర్‌గా పనిచేసి ఇరువురు ఎదురుకాల్పుల్లో మరణించారు. వీరి మరణంతో పాటు, పీపుల్స్‌వార్ గ్రూప్ సిద్ధాంతాలకు ప్రభావితమైన కొడి మంజుల పదవ తరగతిలోనే తన చదువును మధ్యలోనే నిలిపివేసి 1994 సంవత్సరం, జనవరి నెలలో సిపిఐ(ఎం.ఎల్) పీపుల్స్‌వార్ గ్రూప్, నర్సంపేట దళంలో చేరి అజ్ఞాతంలోకి వెళ్ళింది. అప్పటి నుండి కొడి మంజుల 1996 సంవత్సరంలో చేర్యాల దళం పనిచేగా, 1999 సంవత్సరంలో నర్సంపేట దళ కమాండర్ పెరం బుచ్చయ్య అలియాస్ సురేందర్‌ను వివాహం చేసుకుంది. ఇదే సంవత్సరంలో ఏరియా కమిటీ మెంబర్‌గా బాధ్యతలు చేపట్టడంతో పాటు, కొడి మంజుల భర్త సురేందర్ 2000 సంవత్సరంలో పోలీసుల ఎదుట లొంగిపోయినాడు.కొడి మంజుల 2001 సంవత్సరంలో మాచర్ల ఏసోబు ఆలియాస్ జగన్ సారధ్యంలో ప్రెస్ టీం ప్రోటెక్షన్ ప్లాటూన్‌లో ఒక సంవత్సర కాలం పనిచేసి 2002 సంవత్సరంలో మహదేవపూర్ డిప్యూటీ దళ కమాండర్‌గా పనిచేసిన ఇదే సంవత్సరంలో డివిజనల్ కమిటీ మెంబర్ కుకటి వెంకటి ఆలియాస్ రమేష్‌తో వివాహమయింది. వైద్య చికిత్స కోసం మరో దళ సభ్యురాలితో కల్సి భూపాల్‌పల్లి ప్రాంతానికి వచ్చిన కొడి మంజులను భూపాల్‌పల్లి పోలీసులు 2002, డిసెంబర్ 24వ తేదిన అరెస్టు చేసి జైలు తరలించారు. 2004 జైలు నుండి విడుదలైన కొడి మంజుల మరో మారు తిరిగి పీపుల్స్‌వార్ గ్రూప్‌తో సంబంధాలు కొనసాగిస్తూ అజ్ఞాతంలోకి వెళ్ళి మహదేవపూర్ దళ సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టింది. 2005లో మహదేవపూర్, చేర్యాల, మహరాష్ట్ర సిరోంచ డిప్యూటీ కమాండర్‌గా పనిచేసింది..2007లో మణుగూరు దళకమాండర్‌గా పనిచేస్తున్న కొడి మంజుల మావోయిస్టు పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు దండకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ పరిధిలో ఏరియా కార్యదర్శి, వైద్య బృందానికి బాధ్యురాలిగా 2011 వరకు పనిచేసింది. 2012 దర్భా డివిజనల్ కమిటీ సభ్యురాలిగా పనిచేసి,మరోమారు పార్టీ అధిస్టానం ఆదేశాల మేరకు 2017లో బస్తార్ డివిజనల్ కమిటీ సభ్యురాలిగా బదిలీ చేయడంతో పాటు, మెబ్కెల్ పోలిటికల్ స్కూల్ బాద్యురాలిగా పనిచేసి 2022లో స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలిగా కొడిమంజుల బాధ్యతలు చేపట్టింది.కొడి మంజుల పాల్పడిన నేరాలు కొడిమంజల తెలంగాణ, ఛత్తీస్‌గడ్ ప్రాంతాల్లో పాల్పడిన నేరాల్లో నిందితురాలు. ఇందులో ప్రధానంగా 2013 సంవత్సరంలో దర్భా డివిజన్ పరిధిలోని జీరంఘాటి ప్రాంతంలో పోలీసులపై మావోయిస్టులతో కల్సి చేసిన దాడి చేసి 27 మంది పోలీసులను హత్య చేసిన సంఘటనతో పాటు, చిట్యాల, నర్సంపేట, ఏటూరునాగారం, నెక్కొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులపై జరిపిన కాల్పుల్లో కొడి మంజుల నిందితురాలు...2021 సంవత్సరంలో కొవిడ్‌కు గురైవ్వడంతో పాటు, పలు ఆరోగ్య సమస్యలు కారణంగా ఉద్యమంలో పాల్గోడంలో శరీరం సహకరించకపోవడం, అలాగే తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పురావాస పథకాల ద్వారా ప్రశాంతవంతమైన వాతావరణంలో తన కుటుంబ సభ్యులతో జీవించే కారణంగా కొడిమంజుల లొంగిపోతున్నట్లుగా పోలీస్ కమిషనర్ ప్రకటించారు.ప్రభుత్వం ప్రకటించిన 20లక్షల రూపాయల రివార్డు చెక్కును పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా లొంగిపోయిన కొడిమంజులకు అందజేసారు.

# పండగ పూట కులగణన సర్వే ఎందుకు..?

### హిందువుల ఆచార సాంప్రదాయాలు, మనోభావాలు ప్రభుత్వానికి పట్టావా..?

### కార్తీక పౌర్ణమి రోజున కుల గణన సర్వే విరమించుకోవాలి..

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 14)**



హిందువులు పవిత్రంగా భావించే కార్తీక మాసం, కార్తీక పౌర్ణమి రోజున కుల గణన సర్వే చేపట్టడానికి నిర్ణయం తీసుకోవడం సరికాదని, హిందువుల ఆచారాలు, సాంప్రదాయాలు, మనోభావాలను గౌరవించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మండిపడ్డారు. అడిషనల్ కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా విద్యాధికారి విడుదల చేసిన మెసేజ్ పై జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా స్పందించారు. హిందువుల పండుగ,పవిత్రమైన కార్తీక పౌర్ణమి రోజున సర్వే చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం దారుణమన్నారు. అనేకమంది ప్రజలు కార్తీక పౌర్ణమి సందర్భంగా వివిధ దేవాలయాలకు, పుణ్యక్షేత్రాలకు వెళ్లే పరిస్థితి ఉందని, అలాంటప్పుడు సర్వే నిర్వహించి ఏం చేస్తారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం హిందువుల మనోభావాలను గుర్తించకుండా పండుగలు ప్రశాంతంగా సర్వేల పేరుతో మొండిగా వ్యవహరిస్తూ ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. కార్తీక పౌర్ణమి రోజున చేపట్టడానికి జారీ చేసిన ఆదేశాలను విరమించుకొని, కుల గణ న సర్వేను పండుగ పూట వాయిదా వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# శాంతినికేతన్ విద్యాలయంలో ఘనంగా బాల దినోత్సవం

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**



శాంతినికేతన్ విద్యాలయంలో ఘనంగా బాల దినోత్సవం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని సదాశివపేట పట్టణంలోని శాంతినికేతన్ విద్యాలయం విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం వన భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది వనభోజనాలు ఏర్పాటు చేసి విద్యార్థులను సాంస్కృతిక కార్యక్రమాలు ఈ కార్యక్రమానికి స్థానిక మండల విద్యాధికారి శ్రీ శంకర్ గారు విచ్చేసి నేటి బాలలే రేపటి పౌరులు మొక్కై వంగనిది అని బాల్యంలోనే విద్యుత్ తో పాటు అని రంగాలలో నైపుణ్యాన్ని పొందాలని ఉద్దేశించి అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం మాలి పటేల్ ప్రభు అరవింద శ్రీ మాట్లాడుతూ విద్యతోపాటు అని రంగాల్లో విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకురావడమే శాంతి విద్యాలయం ఉద్దేశమని మా పాఠశాల విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థాయి లో స్థిరపడ్డారని తెలియజేయుటకు ఈ వేదిక ద్వారా గర్వంగా అనిపిస్తుంది. మా పాఠశాల నుండి ఎంతోమంది విద్యార్థులు ఉపాధ్యాయులు డాక్టర్లు మరియు ఇండియన్ ప్రెస్ లో కూడా స్థానం సంపాదించి మరి కొంత మంది ఉన్నత విద్యను ఆశిస్తూ పాఠశాల గొప్పతనాన్ని చాటుతున్నారు అని ఆ స్థాయికి మీరంతా ఎదగాలని విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



# కరీంనగర్ జిల్లా కలెక్టర్ స్వీయ రచన గేయంతో విద్యార్థుల అభినయం.

### కలెక్టరేట్ ఆడిటోరియంలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు.

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 14)**



నవంబర్ 14 అంటేనే బాలల దినోత్సవం చాచా నెహ్రూ గుర్తుకు వస్తారు.భారత ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగాకరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి, తానే స్వయంగా ఓ ఆంగ్ల గేయం స్వయంగా రచించి విద్యార్థినీ, విద్యార్థుల అభినయంతో పలువురిని ఆకర్షించింది.ఆంగ్ల భాషలోని" ఏ "అక్షరం నుండి" జెడ్" అక్షరం వరకు పరిచయం చేస్తూ రాసిన పాట పలువురుని ఆశ్చర్యానికి గురిచేసింది.ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ మేడం ఆంగ్ల అక్షరాల నిఘంటువును వంటబట్టేలా రాయడం గమనార్హం. విద్యార్థులు విన్నదానికంటే, చూసిన దాని కంటే చేయడం ద్వారా రెట్టింపు స్థాయిలో ఎక్కువ ప్రతిభ నైపుణ్యాలు నేర్చుకుంటారని తెలిపారు. ఇంటి వద్ద గడిపే సమయాని కంటే ఎక్కువ సమయం పాఠశాలలోనే గడుపుతారని, పాఠశాలలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని నిజ జీవితంలో అన్వయించుకోవాలని విద్యార్థులను, తల్లిదండ్రులను ఉపాధ్యాయులను కోరారు.దేశంలో చాలామంది ఉపాధ్యాయులు అన్ని విద్యార్హత లు కలిగి ఉండే ఎన్నో సాంకేతిక నైపుణ్యాలతో విద్యార్థులకు అందుబాటులో ఉంటూ వివిధ రంగాలలో రాణించే విధంగా ఉపాధ్యాయులు అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. ఉపాధ్యాయుల సేవలు ఎనలేనివని, వారి సేవలకు వెలకట్టలేమని ప్రశంసల జల్లులు కురిపించారు.

# హుజురాబాద్ శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

### పాఠశాల ప్రిన్సిపల్ మాట్ల సందీప్ కుమార్.

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 14)**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య కరికులం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కాకతీయ పాఠశాలలో చిల్డ్రన్స్ డేని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో పాఠాలు చెబుతూ ఉత్సాహంగా గడిపారు. తర్వాత నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో పిల్లలు ఆటపాటలతో అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మాట్ల సందీప్ కుమార్ మాట్లాడుతూ..విద్యార్థి జీవితం ఎంతో అద్భుతమైనదని ఈ దశలో ఎన్నో నేర్చుకోవచ్చని ఎన్నో మంచి అలవాట్లను మంచి నైపుణ్యాలను నేర్చుకొని విద్యార్థులు వారి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని టీవీ,సెల్ ఫోన్,ఇంటర్నెట్ లకు దూరంగా ఉండాలని,విద్యార్థులు వ్యసనాలకు బానిస కావద్దని మీ పైన ఎన్నో ఆశలు పెట్టుకున్న మీ తల్లిదండ్రులకు కన్నీరు మిగిల్చొద్దని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్,శ్రీవిద్య, ఏజీఎం ముద్రకోలా రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్,మంద శ్రీనివాస్,రజిత,స్రవంతి ఉపాధ్యాయులు అలాగే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






# జోనల్ లెవల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ బహుమతుల ప్రదా నోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నా

## ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి) జోగిపేట:-**

ఆందోల్ లోని ప్రభుత్వ గురుకుల పాఠశాల, గర్ల్స్ జూనియర్ కాలేజీలో జరిగిన టెంత్(10%ష్ట్ర%) జోనల్ లెవల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ బహుమతుల ప్రదా నోత్సవ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ పాల్గొన్నారు.క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిణులకు మంత్రి బహుమతులు అందజేశారు.స్టూడెంట్స్‌తో కబడ్డీ ఆడి వారిని మంత్రి ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...పిల్లలు, విద్యార్థులే దేశ భవిష్యత్ నిర్మాతలు. అందరికీ చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు. %చీశీ +అతీశ్రీ అం శ్రీవంం ˜ష్ఠుఅ ఖ ఎశీఎ%. అమ్మాయిలు అధైర్యం, అభద్రతకు గురికాకూడదు. కాన్ఫిడెంట్‌గా అన్నిరంగాల్లో ముందుకెళ్లాలి. %ఖీతీవవసశీఎ అం శీబతీ ఎఱతీష్ట్ర తీఅస్త్రష్ట్ర%.. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవించాలి.గేమ్స్, స్పోర్ట్స్‌లో పాల్గొన్న విద్యార్థిణులందరికీ నా అభినందనలు. గెలుపొందిన విద్యార్థిణులకు శుభాకాంక్షలు. ఆటల్లోనైనా, జీవితంలోనైనా గెలుపోటములు సహజం. స్పోర్టీవ్‌గా తీసుకుని ముందుకెళ్లాలి. మరోసారి ఆడి గెలిచేందుకు శక్తిని కూడదీసుకుని సాధన చేయాలి.ఇప్పుడు చదువుల్లో పడి క్రీడలను నిర్లక్షం చేస్తున్నారు.కానీ, విద్యతో పాటు కల్చర్, స్పోర్ట్స్ కూడా చాలా ముఖ్యం.ప్రతి స్టూడెంట్ తమకు నచ్చిన ఆటలు ఆడాలి.క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు ఫిజికల్‌గా, మెంటల్‌గా స్ట్రాంగ్‌గా ఉంటారు.పోటీతత్వాన్ని అలవర్చుకుంటారు.ఒత్తిడిని తట్టుకునే శక్తిని, లీడర్‌షిప్ క్వాలిటీస్‌ను సంపాదించుకుంటారు. ఇవన్నీ ఇప్పటి జీవన విధానంలో చాలా అవసరం. జీవితంలో ఎదగటానికి ఎంతగానో ఉపయోగపడుతాయి.అమ్మాయిలు చదువుల్లో, ఆటల్లో రాణించడంతో పాటు సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక, సమకాలిన అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.అకాడమిక్ బుక్స్‌తో పాటు, చరిత్రకు సంబంధించిన పుస్తకాలు కూడా చదవాలి.మీ స్కూల్‌లో లైబ్రరీ ఏర్పాటు చేస్తాం. అన్ని బుక్స్ అందజేస్తాం. మీకు కావాల్సిన ప్రతి సౌకర్యాన్ని కల్పిస్తాం.ప్రతి స్టూడెంట్ లైబ్రరీకి వెళ్లాలి. మీకు నచ్చిన పుస్తకం చదవాలి.తల్లిని, తండ్రిని, గురువులను జీవితాంతం మరవకూడదని మన కల్చర్ చెబుతోంది. మీరంతా దాన్ని పాటించాలి. మీ స్కూల్‌ను, కాలేజీని మీరు ఓన్ చేసుకోవాలి.ఈ సమాజంలో మీరు కూడా భాగమేనని గుర్తుంచుకోవాలి. మీరు ఎదిగిన తర్వాత సమాజానికి మీ వంతు సాయం చేయాలి.



Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690